నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
1 యాదాద్రిభువనగిరి
శనివారం 19 ఆగస్టు 2023

లబ్ధిదారులకు నష్టపరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-మర్రిగూడ

మే నెలలో కురిసిన అకాల వర్షానికి ఇండ్లు కూలి ఆర్థికంగా నష్టపోయిన లబ్ధిదారులను గుర్తించి ప్రభుత్వం నష్టపరిహారం అందజేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. గతంలో రెవెన్యూ అధికారులు పరిశీలన చేసిన నేటికీ సాయం అందలేదని, ఇండ్లు కూలిపోయి పలు కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే సాయం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఇంటి పరిసరాలలో మొక్కలు నాటాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఇంటి పరిసరాలలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ కమిషన్ కేవీ.రమణాచారి కోరారు. హరిత శుక్రవారంలో భాగంగా నల్లగొండ పట్టణంలోని డంపింగ్ యార్డ్‌లో మొక్కలు నాటి నీటిని పట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి సంరక్షిస్తే అవి మానవాళిని రక్షిస్తాయన్నారు. అదేవిధంగా ఇంట్లోని కుండీలు, కూలర్లలో నిల్వ ఉన్న నీటిని తొలగించాలని ఫ్రైడేను డ్రైడేగా పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ ఈఈ సత్యనారాయణ, ఏసీపీ నాగిరెడ్డి, డీఈ వెంకన్న, శానిటేషన్ ఇన్స్‌పెక్టర్ నాగరాజు, హరితహారం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అధ్వానంగా హైవే నిర్మాణం

- లోపభూయిష్టంగా నకిరేకల్-హాలియా హైవే
- నిర్మాణంలో నాణ్యతా.. అదెక్కడా..?
- మట్టిని తీసింది లేదు.. కొత్త మట్టి పోసిందిలేదు
- 60కిలోమీటర్ల రోడ్డు అగమాగం



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

అదో జాతీయ రహదారి. ఆ ప్రాంతవాసులకు అది దశాబ్దాల నాటి కల. ఎట్టకేలకు ఆ రోడ్డుకు దాదాపు 10 ఏండ్ల కిందే మోక్షం దక్కింది.దీంతో ఆ ప్రాంత వాసులు ఎగిరిగంతేశారు.ఈ రహదారి నిర్మాణం వల్ల ఒక్క ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రజలే కాదండోయ్.. ఇటు ఏపీ నుంచి.. అటువైపు ఉత్తర తెలంగాణ వరకు కనెక్టివిటీ ఏర్పడి.. వందల కిలోమీటర్ల ప్రయాణ దూరాభారం తప్పింది.ఇంతవరకు బాగానే ఉంది. కానీ పాలకులు, అధికారుల నిర్లక్ష్యం పుణ్యమంటూ ఆ కొత్త రహదారి నిర్మాణం లోపభూయిష్టంగా మారింది. నిజానికి ఎప్పుడో ఈ జాతీయ రహదారి నిర్మాణం పూర్తికావాల్సి ఉన్నా.. భూనిర్వాసితుల పరిహారం విషయంలో తేడాలు రావడం.. బాధితులు కోర్టును ఆశ్రయించడం.. తదితర కారణాల నేపథ్యంలో నేటికీ రహదారి నిర్మాణం పూర్తికాలేదు.ఆరు నెలలుగా రహదారి నిర్మాణ పనుల్లో వేగం పుంజుకున్నా.. పనుల్లో మాత్రం నాణ్యతకు తిలోదక్కాలిచ్చేశారు.

నకిరేకల్ టూ హాలియా వయా నల్లగొండ..

ప్రస్తుత ఈ జాతీయ రహదారి నకిరేకల్ నుంచి నల్లగొండ మీదుగా హాలియా వరకు కొనసాగుతుంది. దాదాపు 60 కిలోమీటర్ల మేర ఈ జాతీయ రహదారి నిర్మాణ పనులు చేపట్టారు. అయితే ఈ పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ నిర్మాణ పనుల్లో భారీ మోసానికి తెరలేపారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.కనీస నిబంధనలు పాటించకపోవడం వల్ల జాతీయ రహదారి నాసిరకంగా తయారైంది. ప్రధానంగా ఇప్పటివరకు ఉన్న సింగిల్ రోడ్డును తవ్వి.. దానివెంట ఉన్న నల్లమట్టిని తొలగించి కొత్త మట్టిని పోసి చదును చేయాలి. కానీ తూతూమంత్రంగా అదే మట్టిని పెకిలించి రోడ్డు నిర్మాణం కానిచ్చేస్తున్నారు. ప్రధానంగా తాటికల్ గ్రామపంచాయతీ పరిధిలోని ఆర్లగడ్డగూడెం నుంచి పానగల్ వరకు నల్లరేగడి భూములు ఉన్నాయి. ఇందులో రహదారి నిర్మాణం చేస్తే.. ఎక్కువ కాలం నిలిచే అవకాశం లేదు. నల్లమట్టి స్థానంలో కొత్తగా ఎర్రమట్టిని పోసి నిర్మాణం చేయాల్సి ఉంది. కానీ అదెక్కడా అమలు కావడం లేదు.



పానగల్ కట్ట కింద డేంజర్..

ఈ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా పానగల్ రిజర్వాయర్ కట్ట కింద నుంచి దాదాపు 3 కిలోమీటర్లకు పైగా పనులు చేశారు.అయితే ఈ ప్రాంతంలో రిజర్వాయర్ నుంచి నిత్యం దాదాపు అరకిలోమీటరు మేర జాలు(తడి, వాటర్) ప్రవహిస్తుంది. దీనికితోడు అక్కడ నల్లరేగడి కావడం వల్ల కొద్దిపాటి బరువు పడినా.. రోడ్డు కుంగిపోతుంది. ఒక్కమాటలో చెప్పాలంటే.. అక్కడి భూముల్లో యంత్రాలతో వ్యవసాయం చేసేందుకు ఏమాత్రం వీలుపడదు. ఇలాంటి పరిస్థితుల్లో రోడ్డు నిర్మాణం చేసే కాంట్రాక్టర్ నల్లమట్టిని పూర్తిగా తొలగించి.. కొత్తగా ఎర్రమట్టిని పోసి రోడ్డు నిర్మాణం చేయాలి.అలా చేస్తేనే రహదారి నాలుగు కాలాల పాటు నిలుస్తుంది. కానీ కాంట్రాక్టర్లు ఆ మేర పనులు చేయకపోవడం.. అధికారులు అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనక.. ఓ ప్రజాప్రతినిధి హస్తం ఉన్నట్టు తెలుస్తోంది.

రోడ్డు నిర్మాణ డిజైన్‌లో లోపాలు..

నకిరేకల్ నుంచి హాలియా వరకు జరుగుతున్న రోడ్డు నిర్మాణ డిజైన్‌లో లోపాలు కొట్టొచ్చినట్టు కన్పిస్తున్నాయి.నకిరేకల్ నుంచి మొదలుపెడితే.. పానగల్ వరకు అనేక మూలమలుపులు ప్రమాదకరంగా ఉన్నాయి. ప్రధానంగా పానగల్ రిజర్వాయర్ సమీపంలో, చందనపల్లి గ్రామ పరిధిలో లింకు రోడ్ల వద్ద పరిస్థితి డేంజర్‌గా ఉంది. దీనికితోడు సింగిల్ రోడ్డుగా ఉన్న సమయంలో నిర్మించిన కల్వర్టులు, వంతెనలనే డబుల్ రోడ్డుకు వినియోగిస్తుండడం.. ప్రమాద సంకేతాలను సూచిస్తోంది. అసలే జాతీయ రహదారి కావడం.. ఇది ఓపెన్ అయితే హెవీ వెహికిల్స్ రద్దీ విపరీతంగా పెరుగుతుంది.ఇలాంటి పరిస్థితుల్లో చందనపల్లి గ్రామ శివారులోని మంగలపల్లికి వెళ్లే కాల్వ వంతెన, పానగల్ రిజర్వాయర్ గేట్ల వద్ద ఉన్న వంతెన, నల్లగొండ పట్టణంలోని ఫ్లైఓవర్ తదితర ప్రాంతాలు డేంజర్ జోన్‌గా మారనున్నాయి.ఇప్పటికైనా ఉన్నతాధికారులు, పాలకులు మేల్కొని నష్టం జరగకముందే.. తగిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

శరవేగంగా సీఎం సభ ఏర్పాట్లు

- ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న మంత్రి జగదీశ్‌రెడ్డి
- రహదారులను పరిశీలించిన మంత్రి
- నూతన శోభను సంతరించుకున్న పేట రహదారులు



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలో 20 వ తేదీన జరిగే సీఎం సభ సందర్భంగా ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయి.శుక్రవారం స్థానిక నూతన మార్కెట్ వద్ద సభా ఏర్పాట్లను మంత్రి జగదీశ్‌రెడ్డి నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.ఈనాడు కార్యాలయం ముందు ఉన్న సభాస్థలిని పరిశీలించిన మంత్రి సభకు తరలి వచ్చే వారి కోసం నలువైపులా ఉన్న రహదారులను మరమ్మతులు చేయాలని ఆదేశించారు. రెండు గంటల పాటు సభాస్థలికి ప్రజలు తరలి వచ్చే రహదారులను నేరుగా పరిశీలించారు.ప్రజలకు ఇబ్బందులు రాకుండా అవసరం ఉన్న చోట మరమ్మతులను యుద్ధప్రతిపాదికన చేయాలని ఆదేశించారు.సీఎం సభ సందర్భంగా రహదారులు నూతన శోభ ను సంతరించుకున్నాయి.హైవే నుండి మార్కెట్‌కు వెళ్లే రహదారిని బీటీరోడ్డుగా మారిపోయింది.సీఎం పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. సభకు తరలివచ్చే వారి కోసం అన్ని ఏర్పాట్లు చేయాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని నేతలకు సూచించారు.సీఎం పర్యటనలో సమీకృత కలెక్టరేట్ భవనంతో పాటు జిల్లా పోలీస్ కార్యాలయం, మెడికల్‌కళాశాలభవనం, ఇంటిగ్రిటెడ్ మార్కెట్‌తో పాటు బీఆర్ఎస్ జిల్లా కార్యాలయాన్ని సైతం ప్రారంభించనున్నారు.

నాణ్యత లేకుండా చెక్ డ్యాం నిర్మించిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి

నవ తెలంగాణ-మోత్కూరు



మోత్కూరు మండలం సదర్శాపురం గ్రామ బిక్కేరు వాగులో నాణ్యత లేకుండా చెక్ డ్యాం నిర్మించిన కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్‌రాష్ట్ర నాయకులు, న్యాయవాది పర్రెపాటి యుగంధర్ డిమాండ్ చేశారు.శుక్రవారం సదర్శాపురం గ్రామ బిక్కేరు వాగులో దెబ్బతిన్న చెక్ డ్యాంను ఆయన పరిశీలించి మాట్లాడారు.క్కేరు వాగులో 270 మీటర్ల పొడవుతో చెక్ డ్యాం నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.7.87 కోట్ల నిధులు మంజూరు చేసిందన్నారు.2021లో టెండర్ పూర్తయి 9 నెలల్లో పనులు పూర్తి చేయాల్సి ఉండగా మూడేళ్లుగా పూర్తి చేయకుండానామమాత్రంగా నాణ్యత లేకుండా పనులు చేయడంతో కొద్దిపాటి వరదలకే ఇప్పుడు టెక్ డ్యాం కొట్టుకపోతుండటంతో పర్యావరణం దెబ్బతినడంతో పాటు రైతులకు నష్టం జరుగుతుందన్నారు. ఇసుక లోతు 25 ఫీట్ల వరకుఉంటే ఎస్టిమేషన్ మాత్రం 2.9 మీటర్లకు మాత్రమే ఇచ్చారని, బండరాళ్లు వచ్చిన చోట కాంక్రీట్, పిల్లర్లు వేయకుండా నిర్మించడంతో దెబ్బతిందన్నారు.అధికారుల పర్యవేక్షణ కూడా లేకపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లి ప్రభుత్వ ధనం వృధా అయ్యిందన్నారు. చెక్ డ్యాం కాంట్రాక్ట్ సంస్థ సీ5 కంపెనీ లైసెన్స్ రద్దు చేయాలని, కంపెనీకి చెల్లించిన రూ.3 కోట్లను రికవరీ చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలని, ఇరిగేషన్ డీఈని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అవిలిమల్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు మందుల సురేష్, గూడెపు నాగరాజు, గొట్టె మధు, సమ్మన్న, వెంకటయ్య, వినోద్ పాల్గొన్నారు.

బడుగు, బలహీనవర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన సర్వాయ్ పాపన్నగౌడ్

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి



నవతెలంగాణ-చౌటుప్పల్

బడుగు, బలహీనవర్గాల ఆత్మగౌరవం కోసం అనేక పోరాటాలు, సాహసాలు చేసిన వ్యక్తి సర్దార్ సర్వాయ్ పాపన్నగౌడ్ అని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి అన్నారు.శుక్రవారం ఖమ్మం పర్యటనకు వెళ్తున్న కిషన్‌రెడ్డికి శుక్రవారం పట్టణకేంద్రంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘనస్వాగతం పలికారు.అనంతరం పట్టణకేంద్రంలోని సర్దార్ సర్వాయ్ పాపన్నగౌడ్ విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ మొగళులకు వ్యతిరేకంగా వీరోచితమైన తిరుగుబాటు చేసి గెరిల్లా యుద్ధాల ద్వారా అనేక కోటలను స్వాధీనం చేసుకొని ప్రజల సంక్షేమం కోసం పోరాడిన మహాయోధుడని కొనియాడారు.భూస్వాములకు, పెత్తందారులకు వ్యతిరేకంగా అనేక రకాల ఉద్యమాలు, పోరాటాలు చేశారన్నారు. ఇప్పటి యువతరానికి, నవతరానికి పాపన్న గురించి తెలియజేయాల్సిన అవసరం ఉందన్నారు.పాపన్న చరిత్రను విద్యార్థుల పాఠ్య పుస్తకాల్లో ఏర్పాటుచేయాల్సిన అవసరం ఉందన్నారు.రాజకీయాలకతీతంగా సర్దార్ సర్వాయ్ పాపన్నగౌడ్ చరిత్రను స్ఫూర్తిగా తీసుకొని ముందుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రమణగోని శంకర్, నాయకులు దూడల భిక్షంగౌడ్, రిక్కల సుధాకర్‌రెడ్డి, ఉడుగు వెంకటేశ్‌గౌడ్, గుజ్జుల సురేందర్‌రెడ్డి, దోనూరి వీరారెడ్డి, బాతరాజు సత్యం, కాయితి రమేశ్‌గౌడ్, మునగాల తిరుపతిరెడ్డి, పోలోజు శ్రీధర్‌బాబు, దాసోజు భిక్షమాచారి, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, బత్తుల జంగయ్యగౌడ్, ఉడుగు యాదయ్యగౌడ్, వనం ధనుంజయ, నారెడ్డి దామోదర్‌రెడ్డి, మర్రి మహేందర్‌రెడ్డి, గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

బీబీనగర్ మండలం జియాపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 207 లో 14 ఎకరాలలో కొంత భూమిని పాల సేకరణకు , మహిళా సంఘాలకు ఇచ్చినట్లు, ఆ భూముల కొందరు అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని ,వారిపై చర్యలు తీసుకోవాలని అదనపుకలెక్టర్ భాస్కర్‌రావుకు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి మాట్లాడుతూ బీబీనగర్ మండలం జియా పల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 207 లోని 14 ఎకరాల్లోని కొంత భూమిలో పాల సేకరణ కేంద్రానికి మహిళా సంఘాలకు కేటాయించగా ఆ భూమిలో కొందరు వ్యక్తులు మట్టిని అక్రమంగా తవ్వి తరలిస్తున్న ట్రాక్టర్లను మహిళా సంఘాల లీడర్లు పెట్టుకోని రెవెన్యూ అధికారులకు అప్పగించిన వారిపై ఇప్పటి వరకూ చర్యలు తీసుకోలేదన్నారు.మట్టిని అక్రమంగా తరలించిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.వినతిపత్రం అందజేసిన వారిలో మహిళా సంఘాల నాయకులు కవిత, సునంధ,సంతోష, లత, రమాదేవి, షమీమ్, లక్ష్మీ సరోజ, స్వరూప, ద్వారక, ఈశుభి ఉన్నారు.

5 కే రన్ విజయవంతం కోసం సన్నాహక సమావేశం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలో శనివారం ఉదయం 6 గంటలకు నిర్వహించనున్న నియోజకవర్గస్థాయి 5కే రన్ సన్నాహక సమావేశం శుక్రవారం పురపాలక సంఘం కార్యాలయం ఆవరణలో డీఆర్‌డీఓ నాగిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.5కే రన్ కోసం తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చర్చించారు. మంచినీటి సదుపాయం గురించి,పండ్ల పంపిణీ గురించి చర్చించారు. శాసనసభ, ఇతర ఎన్నికలలో ప్రతి పౌరుడు ఓటు హక్కు వినియోగించు కునేందుకు, ఈ సన్నాహక సమావేశం 5కే రన్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సమావేశంలో యాదగిరిగుట్ట ఏసీపీ వెంకట్రాంరెడ్డి, డీఎంహెచ్ఓ సాంబ శివరావు, ఆలేరు పురపాలక కమిషనర్ చక్రపాణి, ఇన్‌చార్జి తహసీల్దార్ ఇద్రీస్, ఎంపీడీవో జ్ఞానప్రకాష్‌రావు, సోషల్ వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సునీత, అధికారులు పాల్గొన్నారు.

తిమ్మాపురంలో విగ్రహాలకు శంకుస్థాపన

నవతెలంగాణ-భువనగిరిరూరల్



భువనగిరి మండలంలోని బీఎన్ తిమ్మాపురం నూతన గ్రామంలో బొడ్రాయి, ఆంజనేయస్వామి విగ్రహాలకు శుక్రవారం ఆ గ్రామ సర్పంచ్ పిన్నం లతా రాజు, మాజీ ఎంపీటీసీ జిన్న మల్లేష్, పాల సంఘంమాజీ చైర్మన్ జిన్న నర్సింహతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు పిన్నం శ్రీశైలం, గ్రామ శాఖ వర్కింగ్ ప్రెసిడెంట్ అన్నెపు గణేష్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు జిన్నకిష్టయ్య, ముదిరాజ్ సంఘం పెద్దకులస్తుడు జిన్నా నర్సింహ, కాంగ్రెస్ గ్రామ శాఖ కోశాధికారి జిన్న బాలయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అర్బన్ హెల్త్ సెంటర్‌లో తనిఖీ

- రోగులు, వైద్యులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న కలెక్టర్



నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ పట్టణంలోని మాన్యం చెల్క అర్బన్ హెల్త్ సెంటర్‌ను జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. మాన్యం చేల్క అర్బన్ ఆస్పత్రిలో రోగులతో, డాక్టర్లతో మాట్లాడారు. డెంగ్యూ కేసులు ఎన్ని నమోదు అయ్యాయని అడిగి తెలుసుకున్నారు. రెండు కేసులు వచ్చినట్లు డాక్టర్ తెలిపారు. రోగులకు చికిత్స చేసి పంపించినట్లు తెలుపగా వారి ఆరోగ్య పరిస్థితి ఎప్పటికప్పుడు తెలుసుకుని వైద్య చికిత్స అందించాలన్నారు. జ్వరంతో ఆస్పత్రికి వచ్చిన గుర్రంపోడ్ మండలం పిట్టల వానిగూడెంకు చెందిన ఎల్లమ్మతో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. ఎన్ని రోజుల నుండి జ్వరం వచ్చింది. గుర్రంపోడ్ నుండి ఇక్కడికి వచ్చావా అని అడిగారు. నల్లగొండలోని కొడుకు వద్దకు వచ్చా..జ్వరం చూపిద్దామని ఆస్పత్రికి వచ్చాను అని తెలిపింది. డెంగ్యూ రాపిడ్ కిట్ ద్వారా ఎల్లమ్మకు పరీక్ష నిర్వహించారు.శాంపిల్‌ను తెలంగాణ డయాగ్నస్టిక్ హబ్‌కు పంపాలని సూచించారు. డెంగ్యూ రాపిడ్ కిట్‌లను ఉపయోగించి జ్వరంతో వచ్చిన రోగులకు పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. గర్భిణీ స్త్రీతో మాట్లాడి అనీమియా శాతం తెలుసుకుని అనీమియాకు ఐరన్ టాబ్లెట్ మందుల కోసం వచ్చినట్టు తెలుపగా బల వర్ధక ఆహారం తీసుకోవాలని సూచించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో పరీక్షలు గురించి అడిగి తెలుసుకున్నారు. అర్బన్ హెల్త్ సెంటర్ పరిధిలోని వివిధ శాఖల మహిళా ఉద్యోగులు, స్థానిక ప్రజా ప్రతినిధులు అందరికీ ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, ఆ మహిళల జాబితా తయారు చేసి పరీక్షలు నిర్వహించాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండల్‌రావును ఆదేశించారు.

దాడి చేసిన పోలీసులను ఉద్యోగం నుంచి తొలగించాలి

- తెలంగాణా గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు రవినాయక్



నవతెలంగాణ-మిర్యాలగూడ

హైదరాబాదులో గిరిజన మహిళపై విచక్షణ రహితంగా థర్డ్ డిగ్రీ ఉపయోగించి దాడి చేసిన పోలీసులను ఉద్యోగం నుంచి తొలగించాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు రవి నాయక్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికంగా సంఘం సమావేశంలో పాల్గొని మాట్లాడారు. స్వాతంత్ర దినోత్సవం రోజున ఎల్‌బీ నగర్ చౌరస్తాలో బస్సు కోసం నిలబడ్డ గిరిజన మహిళా వడ్త్యా లక్ష్మీనీ ఎల్ బీ నగర్ పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లి విచక్షణారహితంగా థర్డ్ డిగ్రీ ఉపయోగించి కొట్టారని ఆరోపించారు. రాత్రంతా స్టేషన్‌లోనే ఉంచి ఆమె వద్ద వున్నా డబ్బులు, సొమ్మును గుంజికొని, ఆమెపై థార్డ్ డిగ్రీ ప్రయోగించి విపరీతంగా కొట్టారని తెలిపారు. తన కూతురు పెళ్లి ఉందని పెళ్లి పత్రిక చూపించిన వినకుండా గిరిజన మహిళను కొట్టి హింసించిదాన్ని తెలంగాణా గిరిజన సంఘం తీవ్రంగా ఖండిస్తునట్లు తెలిపారు. బాధ్యులైన ఇద్దరు పోలీసులను ఉద్యోగం నుండి తొలగించాలని, వాళ్లపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలనీ డిమాండ్ చేశారు. అదే విధంగా బాధితురాలికి నష్ట పరిహారంగా ఎక్స్‌గ్రేషియా 50 లక్షలు ఇచ్చి డబల్ బేడ్ రూమ్ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు బాబు నాయక్, శీను నాయక్, పథాని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

గృహప్రవేశానికి హాజరైన పలువురు ప్రముఖులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్



ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మెన్, ఆలేరు మండల పరిషత్ మాజీ వైస్‌ఎంపీపీ గ్యాదపాక నాగరాజు నూతన గృహప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, జెడ్పీ ఫ్లోర్ లీడర్ డాక్టర్, కుడుదుల నగేశ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, బూడిద భిక్షమయ్యగౌడ్, మదర్‌డెయిరీ చైర్మెన్ లింగాల శ్రీధర్‌రెడ్డి, మోటకొండూరు జెడ్పీటీసీ పల్లా వెంకటరెడ్డి హాజరయ్యారు.ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు.శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలేరు పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య, జిల్లా ఆర్టీఏ సభ్యులు పంతం కృష్ణ, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేశం,పీఏసీఎస్ చైర్మెన్ ఎం.మల్లేశం, మోటకొండూరు జెడ్పీటీసీ పల్లా వెంకట్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ ఇల్లెందుల మల్లేశం, కౌన్సిలర్లు బేతి రాములు, కందుల శ్రీకాంత్, మండల కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్‌గౌస్, దాసి. సంతోష్, పల్లె సంతోష్‌గౌడ్, గాజుల దశరథ,సముద్రాల కుమార్, శ్రీకాంత్‌నాయక్, దయ్యాల సంపత్, పూలశ్రవణ్, మొరిగాడి సాయిరాం,సీసనవీన్, సాయి తదితరులు పాల్గొన్నారు.

మోత్కూరును రెవెన్యూ డివిజన్ చేయాలి

నవతెలంగాణ-మోత్కూరు



మోత్కూరు కేంద్రంగా రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు బుర్రు అనిల్‌కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం మోత్కూరులో రెవెన్యూ డివిజన్ సాధన కోసం కాలేజీ విద్యార్థులతో మాట్లాడారు. జిల్లాలో చూసినానియోజకవర్గంలో చూసినా మోత్కూరు, అడ్డగూడూరు, గుండాల, ఆత్మకూరు(ఎం) మండలాలు చాలా వెనుకబడి ఉన్నాయన్నారు.సుమారు 70 కిలోమీటర్ల దూరంలో ఉన్న జిల్లా కేంద్రం, రెవెన్యూ డివిజన్‌కు వెళ్లడానికి విద్యార్థులు, పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. 2016లో కొత్త మండలాలు, రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేసిన ప్రభుత్వం భౌగోళికంగా అన్ని అర్హతలు ఉన్న మోత్కూరు మండలాన్ని రెవెన్యూ డివిజన్ గా ఎందుకు పరిగణలోకి తీసుకోలేదన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు, మండల అధ్యక్షుడు ఇంజ ప్రశాంత్, సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అమరజీవి గద్దర్ సంతాప సభ

నవతెలంగాణ-ఆలేరుటౌన్



కవి,రచయిత విప్లవ గీతాల గాయకుడు అమరజీవి,గద్దర్ సంతాపసభ ఆలేరు పట్టణంలో శుక్రవారం రైల్వే గేట్ ఆవరణలో ప్రజానాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి, చెక్క. వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గద్దర్ శ్రమజీవులు హక్కుల సాధన కొరకు అనేక పాటలు రచయించిఆలపించారన్నారు. తెలంగాణ రాష్ట్ర ఉద్యమంలో తన పాటతో గళమెత్తారన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు,సీపీఐఎంఎల్‌న్యూడెమోక్రసీ, జనశక్తి నాయకులు మొరిగాడి రమేష్, కేమిడి, ఉప్పలయ్య,సంగి రాజు, బెజాడి కుమార్, గొల్లపల్లి కిట్టు,రామకృష్ణ,చరణ్, జహంగీర్, శ్రీను పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మాణపనులకు శంకుస్థాపన



నవతెలంగాణ-బీబీనగర్

నూతనంగా ఏర్పాటు చేయనున్న వ్యవసాయ మార్కెట్‌యార్డు ప్రహరీ నిర్మాణానికి శుక్రవారం భువనగిరి ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భువనగిరి జిల్లా కేంద్రంలో ఉన్న వ్యవసాయ మార్కెట్‌యార్డ్‌ను బీబీనగర్ మండలంలోని గూడూరు గ్రామ రెవెన్యూ పరిధిలోని 69 సర్వే నెంబర్ లో 17 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించినట్లు తెలిపారు.మొదటి దశగా మార్కెట్ యార్డ్ ప్రహరీ గోడ నిర్మాణాన్ని ఒక కోటీనలభైలక్షల రూపాయలతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రహరీ నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేసి రెండో దశలో షెడ్డు నిర్మాణాలు చేపడతామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భువనగిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ ఎడ్ల రాజేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మెన్ ఆంజనేయులు, రైతు సమన్వయ సమితి జిల్లాఅధ్యక్షులు కోలుపుల అమరేందర్, గూడూరు గ్రామ సర్పంచ్ గడ్డం బాల్‌రెడ్డి, బీబీనగర్ ఎంపీపీ ఎరుకల సుధాకర్‌గౌడ్, జెడ్పీటీసీ గోలి ప్రణీత పింగళ్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ మెట్టు శ్రీనివాసరెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు రాచమల్ల శ్రీనివాస్,చింతల సుదర్శన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతున్న వ్యక్తిని పరామర్శించిన హరిశంకర్‌గౌడ్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, సుధగాని ఫౌండేషన్ చైర్మెన్ సుధగాని హరిశంకర్‌గౌడ్ శుక్రవారం పగడాల అంబదాసు కుమారుడు పగడాల సాయికిరణ్, కిడ్నీ స్టోన్ శస్త్రచికిత్స చేయించుకుని బోడుప్పల్‌లోని ఆపెక్స్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్న సందర్భంగా పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి తెలుసుకోని ధైర్యం చెప్పారు.మెరుగైన వైద్య చికిత్స అందించాలని డాక్టర్లను కోరి, అతని వైద్య ఖర్చుల నిమిత్తం సుధగాని ఫౌండేషన్ ద్వారా రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో సుధగాని ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లి తహసీల్దార్‌గా పద్మ

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



నార్కట్‌పల్లి తహసీల్దార్‌గా టీ. పద్మ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలంలో నయబ్ తహసీల్దార్‌గా పనిచేస్తూ పదోన్నతి పొంది నార్కట్‌పల్లి మండలానికి తహసీల్దార్‌గా వచ్చారు. కార్యాలయ సిబ్బంది ఘనంగా స్వాగతం పలికారు.

టీఎస్ యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

నవతెలంగాణ-చింతపల్లి

టీఎస్ యూటీఎఫ్ సభ్యత నమోదును చింతపల్లి మండలంలోని వివిధ పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌యూటీఎఫ్ మండల అధ్యక్షుడు కార్యదర్శులు మాట్లాడుతూ ముఖ్యంగా సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని ప్రవేశపెట్టాలని వారన్నారు. పెండింగ్లో ఉన్న బిల్లులు పూర్తిగా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఈటిఎఫ్ జిల్లా కార్యదర్శి కోట్ల యాదగిరి, సంపత్ హనుమంతు శ్రీనివాసులు, సత్యనారాయణ ,ఆనంద్ బాబు, గోవర్ధన్ జ్యోతి తదితరులు ఉన్నారు.

నకిరేకల్ కాంగ్రెస్‌లో టికెట్ల లొల్లి

•ఆ నలుగురిలో ఒకరికి దక్కేనా..ఇంకొకరికి వచ్చేనా •కాంగ్రెస్‌లో చేరేందుకు మాజీ ఎమ్మెల్యే ఆరాటం •డైలమాలో పార్టీ శ్రేణులు...!

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే అభ్యర్థి కోసం చతుర్ముఖ పోటీ నెలకొంది. టికెట్ కోసం ఎవరికి వారు తీవ్ర పోటీ పడుతూ పోటాపోటీగా కార్యక్రమాలు నిర్వహిస్తూ అధిష్టానం దృష్టిలో పడేందుకు పావులు కదుపుతున్నారు. ఈ పోటీలో ఎవరికి టికెట్ వస్తుందో తెలియక క్షేత్రస్థాయిలో నాయకులు, కార్యకర్తలు అయోమయానికి గురవుతున్నారు. ఎమ్మెల్యే టికెట్ కోసం పోటీపడే నలుగురు ఎవరికివారు నియోజకవర్గ వ్యాప్తంగా నాయకులను, కార్యకర్తలను చేరదీసి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి సొంత నియోజకవర్గమైన నకిరేకల్ నియోజకవర్గంలో ఆయన చెప్పిన మాట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు జవదాటరన్న ప్రచారం ఉంది. అధిష్టానం ఆశీస్సులతోపాటు కోమటిరెడ్డి ఆశీస్సులు ఉంటేనే టికెట్ కన్ఫర్మ్ అవుతుందని పలువురు చర్చించుకుంటున్నారు. నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీకి ఇన్‌చార్జి లేక ఎవరికి వారు యమునా తీరే అన్న మాదిరిగా కార్యక్రమాలు నిర్వహిస్తూ నాయకులను, కార్యకర్తలను సందిగ్ధంలో పడేశారు. ఎన్నికల సమయం దగ్గర పడుతున్న కొద్ది అభ్యర్థిత్వం ఎవరిని వరిస్తుందో నన్న సందిగ్ధం నెలకొన్నది.

2018 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందిన చిరుమర్తి లింగయ్య టీఆర్ఎస్ తీర్థం పుచ్చుకోవడంతో నకిరేకల్ నియోజకవర్గ పార్టీకి దిక్కు లేకుండా పోయింది. నాటి నుండి మాజీ ఎమ్మెల్యే దైద సుందరయ్య కుమారుడు టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ నియోజకవర్గ వ్యాప్తంగా తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కూడగట్టుకుని కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆశీస్సులతో నాలుగేళ్లుగా పార్టీ అధిష్టానం నిర్ణయించిన కార్యక్రమాలు చేయడంతో పాటు సేవా కార్యక్రమాలు సైతం నిర్వహిస్తున్నారు. ఈ మధ్యకాలంలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ హామీల కరపత్రాలను పంపిణీ చేస్తూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని, పార్టీని గెలిపిస్తే పలు సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు అవుతాయని ప్రచారం చేస్తున్నారు. దీనికి తోడు నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాలలో ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తూ పార్టీలో తనకంటూ ఓ ముద్రను ఏర్పరచుకున్నారు. అంతేకాకుండా వివిధ గ్రామ శాఖలు సైతం దైద రవీందర్‌ను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలని తీర్మానాలు చేశాయి.

2009లో నియోజకవర్గాల పునర్విభజన జరిగిన తర్వాత మాజీ మంత్రి కొండూరు జానారెడ్డి అనుచరుడుగా పేరుందిన టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి కొండేటి మల్లయ్య కాంగ్రెస్ టికెట్‌ను ఆశించారు. కానీ కోమటిరెడ్డి బ్రదర్స్ సొంత నియోజకవర్గమైన నకిరేకల్‌లో వారి అనుచరుడుగా ఉన్న చిరుమర్తి లింగయ్యకు టికెట్ దక్కింది. 2014, 2018 లో కూడా కాంగ్రెస్ టికెట్ కోసం తీవ్ర ప్రయత్నం చేశారు. కానీ కోమటిరెడ్డి బ్రదర్స్ ఆశీస్సులు చిరుమర్తి లింగయ్యకు ఉండటంతో టికెట్ దక్కలేదు. 2018లో టికెట్‌ను ఆశించిన కొండేటి మల్లయ్యకు పార్టీ అధికారంలోకొస్తే మంచి పదవి ఇప్పిస్తామని హామీ ఇచ్చినట్లు ప్రచారం ఉంది. ప్రస్తుత ఎన్నికల బరిలో ఉండేందుకు కొండేటి నియోజకవర్గంలో కార్యక్రమాలు నిర్వహిస్తూ టికెట్ కోసం అధిష్టానం స్థాయిలో ముమ్మర ప్రయత్నాలు సాగిస్తున్నారు.

ఖమ్మం జిల్లా కూసుమంచికి చెందిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ నలగాటి ప్రసన్నరాజ్‌కు నకిరేకల్‌తో 30 ఏండ్లుగా సత్సంబంధాలు ఉన్నాయి. నకిరేకల్ ఎంపీటీసీగా పోటీ చేసి గెలుపొందిన ప్రసన్న రాజ్ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో హైదరాబాదులో ఉంటున్నారు. 2014 ,18 ఎన్నికల సమయంలో కూడా కాంగ్రెస్ టికెట్‌ను ఆశించి భంగ పడ్డారు. ప్రస్తుతం కోమటిరెడ్డి ఆశీస్సులు తనకే ఉన్నాయని, టికెట్ తనకే వస్తుందని ప్రచారం జరుగుతుంది. ప్రసన్న రాజ్ కూడా నియోజకవర్గ వ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు.

సూర్యాపేట మాజీ ఎమ్మెల్యే వేదాసు వెంకయ్య కుమారుడు వేదాసు శ్రీధర్ అనూహ్యంగా నకిరేకల్ రాజకీయ తెరపైకి వచ్చారు. నకిరేకల్ ప్రజలతో సంబంధాలు కొనసాగిస్తున్న శ్రీధర్ కోమటిరెడ్డి ఆశీస్సులు తనకు బలమని నమ్మి పల్లె పల్లెకు కాంగ్రెస్ గడపగడపకు శ్రీధర్ అంటూ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి టికెట్ కోసం ఆశిస్తున్న నలుగురు కోమటిరెడ్డి ఆశీస్సులు ఎవరికి వారు తనకే ఉన్నాయని ప్రచారం చేసుకుంటున్నారు.

నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే వీరేశం కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు మార్గాన్ని సుగమం చేసుకుంటున్నారన్న వదంతులు వినవస్తున్నాయి. ఒకవేళ కాంగ్రెస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే చేరితే ఆ నలుగురిలో ఒకరికైన టికెట్ వస్తుందా... లేదా మాజీ ఎమ్మెల్యేకు దక్కుతుందా... అన్న సంశయంలో పార్టీ శ్రేణులు ఉన్నాయి. ఏదేమైనా నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణుల డైలమా తొలగేది ఎన్నడో నన్న సందిగ్ధం నెలకొంది.

బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు పాపన్నగౌడ్



నల్లగొండ కలెక్టరేట్‌లో...

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు సర్దార్ పాపన్నగౌడ్ అని జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ అన్నారు. శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373 వ జయంతి వేడుకలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో బీసీ అభివృద్ధి సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆర్‌వీ. కర్ణన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ పాల్గొని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొగలాయి దౌర్జన్యాలను ఎదురించి, తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిన గొప్ప వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అన్నారు. ఆయన పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మెన్ చీర పంకజ్ యాదవ్, బీసీ సంక్షేమ అభివృద్ధి అధికారి ఖాజా నజీం అలీ అఫ్సర్, సత్తయ్య గౌడ్, బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



మిర్యాలగూడరూరల్

దొడ్డి కొమరయ్య భవనంలో...

సర్దార్ సర్వాయి పాపన్న ఆశయాలను సాధించాలని వృత్తి సంఘాల జిల్లా నాయకులు బండ శ్రీశైలం, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కొండ వెంకన్న అన్నారు. శుక్రవారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవనంలో సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ఉప్పల గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులుకొప్పు అంజయ్య, జిల్లా నాయకులు చంద్రయ్య, మారయ్య, రాజకుమార్, కర్నాటి శ్రీరంగం తదితరులు పాల్గొన్నారు.



దొడ్డి కొమరయ్య భవన్‌లో...

మిర్యాలగూడరూరల్ : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి సందర్భంగా పట్టణంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ తిరునగురు భార్గవ్, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బీఎల్ ఆర్, నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, గుండు శ్రీరాములుగౌడ్, జక్రిపోతుల రాములుగౌడ్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, చౌగాని వెంకన్నగౌడ్, డాక్టర్ రాజు, బాసాని గిరి, గంగవర ప్రసాద్, బూర నగేష్, వస్కుల మట్టయ్య, తాళ్లపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడ

మిర్యాలగూడ : బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయాలను సాధించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి చౌగాని సీతారాములు అన్నారు. శుక్రవారం సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతిని మిర్యాలగూడలోని వారి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా కార్యదర్శి బంటు కవిత, డీవైఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను, గీత కార్మిక సంఘం మండల అధ్యక్షులు కర్నాటి లక్ష్మయ్య, మండల నాయకులు నరహరి,గబ్బిలాల సోమయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పుట్ట సంపత్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఒక్కటే

•కేంద్ర మంత్రి జీ.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-నకిరేకల్



తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలకు ప్రత్యామ్నాయం బీజేపీయేనని, కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేనని కేంద్రమంత్రి, బీజేపీఈ రాష్ట్ర అధ్యక్షుడు జీ.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం హైదరాబాదు నుండి ఖమ్మం వెళ్తూ మార్గమధ్యలో నకిరేకల్‌లో కొద్దిసేపు ఆగి మాట్లాడారు. బీజేపీ ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కల్వకుంట్ల శకం ముగిసిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ చెప్పే మాయమాటలు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. తెలంగాణ ప్రభుత్వం డిసెంబర్‌లో నిర్వహించాల్సిన వైన్స్ టెండర్లను ముందుగా నిర్వహించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి, జిల్లా నాయకులు నకిరేకంటి మొగులయ్య, చేపూరి రవీందర్, అసెంబ్లీ కన్వీనర్ మైల నరసింహ, నాయకులు యానాల శ్రీనివాసరెడ్డి, గుడుగుంట్ల సాయన్న, పలస శ్రీనుగౌడ్, చెవుగోని నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

తాటికల్ గ్రామంలో..

మండలంలోని తాటికల్ గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేసిన బీజేపీ జండాను ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంకణాల శ్రీధర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



అవినీతి విద్యాధికారులను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

అవినీతి విద్యాధికారులను సస్పెండ్ చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశం డిమాండ్ చేశారు. శుక్రవారం మిర్యాలగూడ ఆర్‌డీఓ ఆఫీసు ఎదుట ఉపాధ్యాయుల అక్రమ డిప్టేషన్లకు వ్యతిరేకంగా నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..విద్యాధికారులు విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఉపాధ్యాయుల సర్దుబాటు చేయాలని, విద్యార్థులు లేని పాఠశాలల్లో పని చేసే ఉపాధ్యాయులను విద్యార్థులు ఉన్న పాఠశాలలకు, సహేతుకంగా సర్దుబాటు చేయాలని కోరారు. ప్రతి సంవత్సరం ఈ ప్రక్రియ జరుగుతూనే ఉంటుంది.కానీ విద్యాధికారులు అవినీతికి పాల్పడుతూ తమకు అనుకూలంగా ఉన్న ఉపాధ్యాయులకు అక్రమ డిప్టేషన్లు వేయడం జరిగిందన్నారు. డిప్టేషన్ల పేరుతో ఈ విధంగా అవినీతికి పాల్పడడం వల్ల విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జి.నాగమణి,రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ బి.శ్రీనివాసచారి, జిల్లా కార్యదర్శులు ఎం.శ్రీనివాసరెడ్డి,ఎ.చిన వెంకన్న, విజయ లక్ష్మీ, సురేందర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

మోదినిగూడెంను అభివృద్ధి చేస్తా

•ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-నకిరేకల్



మండలంలోని మోదిని గూడెం గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని స్థానిక ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పేర్కొన్నారు శుక్రవారం మండలంలోని మోదిని గూడెం గ్రామంలో గోరింకలపల్లి నుండి మోదిని గూడెం గ్రామం వరకు రూ. 1. 50 కోట్లతో నిర్మించే బీటి రోడ్డు నిర్మాణ పనులకు, రూ. 20 లక్షలతో నిర్మించే గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి, రూ. 10 లక్షలతో నిర్మించే సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అంతకుముందు రూ.15 లక్షలతో నిర్మించే తాటికల్ పిఎసిఎస్ కార్యాలయ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్ద గ్రామాలతోపాటుగా చిన్న గ్రామమైన మోదిని గూడెం అభివృద్ధి కోసం నిధులు ఎక్కువ మొత్తంలో కేటాయించానన్నారు. ఎన్నికల ముందు ఓట్ల కోసం తిరిగే నాయకులకు మా ఓటు చిరుమర్తి లింగయ్య కే అని మీరు చెప్పాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాద ధనలక్ష్మి నగేష్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల ప్రదీప్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, గ్రామ సర్పంచ్ పగడాల సైదులు, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు పేర్ల కృష్ణకాంత్, నాయకులు వలిశెట్టి శ్రీనివాస్ చిమట పవన్ కుమార్ పాల్గొన్నారు.

చెర్వుగట్టు టెండర్లకు స్పందన కరువు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



మండల పరిధిలోని చెరువుగట్టులోగల శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో. 01-09-2023 నుండి 31-08-2024 వరకు ఒక సంవత్సర కాలపరిమితికిగాను కొబ్బరి చిప్పలు సేకరించుకోను, హక్కు,సరైన రేటు రానందున తిరిగి టెండర్ నిర్వహించ డానికి శుక్రవారం అధికారులు నిర్వహించారు. అదేవిధంగాహెూటల్ నిర్వాహణ హక్కునకు ఎవరు కూడా పాల్గొనలేదు. కోడెలు సేకరించుకోను హక్కు. రూ. 8,21,116 లకి శ్రీ చీర మల్లేష్ పూలు అమ్ముకోను హక్కునకు కే.సిద్దార్థ రూ.7,50,555 కు కోట్ చేశారు. దిన దిన అభివృద్ధి చెందుతున్న శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో టెండర్లకు స్పందన కరువైంది. ఈ కార్యక్రమములో దేవస్థాన కార్యనిర్వహణాధికారి, నవీన్ కుమార్ దేవదాయ శాఖ పరిశీలకురాలు చెర్వుగట్టు సర్పంచ్ బాలకృష్ణ, దేవస్థాన సిబ్బంది, టెండరు దారులు పాల్గొన్నారు.

మార్చినాటికి పనులు పూర్తి చేయాలి

•మెడికల్ కళాశాల నిర్మాణ పనులు

•పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



నల్లగొండ పట్టణం ఎస్‌ఎల్బీసీ వద్ద నిర్మిస్తున్న ప్రభుత్వ మెడికల్ కళాశాల నిర్మాణ పనులను శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆర్‌వీ.కర్ణన్ పరిశీలించారు. మెడికల్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ క్లాస్ రూంల్లో కలియ తిరిగి పనులు పరిశీలించారు. పురుషుల, మహిళల హాస్టల్‌ల భవన నిర్మాణ పనులు పరిశీలించారు. రూ.117 కోట్ల వ్యయంతో అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్‌ను 6 బ్లాక్‌లుగా నిర్మిస్తున్నట్లు, నాలుగు బ్లాక్‌లు జీం3, రెండు బ్లాక్‌లు జీం2 భవనాలుగా నిర్మిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల సంస్థ డీఈ లోక్‌లాల్ కలెక్టర్‌కు వివరించారు. ప్రిన్సిపాల్ క్వార్టర్, గెస్ట్ హౌజ్ భవనం జీం3గా నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఫస్ట్ ఫ్లోర్‌లో ప్రిన్సిపాల్ క్వార్టర్, రెండవ, మూడవ ఫ్లోర్‌లో రెండు గెస్ట్ హౌజ్‌లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ గ్రౌండ్ ఫ్లోర్‌లో కారిడార్, రూమ్స్ ఫ్లోరింగ్ పనులు పూర్తి అయినట్లు, ప్రతి రోజూ 450 మంది వర్కర్ లతో పనులు ముమ్మరంగా జరుగుతున్నట్లు వివరించారు. పురుషుల హాస్టల్ జీం4, మహిళల హాస్టల్ జీం5 ఫ్లోర్‌లుగా నిర్మిస్తున్నట్లూ తెలిపారు. మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులు 2024 మార్చి వరకు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆయన వెంట మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాజ కుమారి, జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ కొండల్ రావు, డీసీహెచ్‌ఎస్ డాక్టర్ మాతృ, తెలంగాణ వైద్య మౌలిక సదుపాయాల సంస్థ డీఈ లోక్ లాల్ తదితరులు ఉన్నారు.

నేడు ఐ ఓట్ ఫర్ షూర్ అంశంపై 5 కే రన్

జిల్లా కలెక్టర్ అర్‌వీ.కర్ణన్

ఓటు హక్కు ప్రాధాన్యత, 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు కావడం, ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించుకోవడం, తదితర అంశాలపై అవగాహన కల్పించే నిమిత్తం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు నేడు 6 అసెంబ్లీ నియోజకవర్గాలలో ఐ ఓట్ ఫర్ షూర్ అనే అంశంపై 5 కె రన్ నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అర్‌వీ.కర్ణన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. నల్లగొండ పట్టణంలో ఉదయం 6 గంటలకు ఎన్‌జీ.కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు 5 కే రన్ ఎన్‌జీ.కళాశాల నుండి ప్రారంభమై పట్టణం గుండా క్లాక్ టవర్ వరకు కొనసాగుతుందని అన్నారు. ఈ 5 కే రన్‌లో ఎన్జిఓలు, ఎన్‌ఎస్‌ఎస్, ఎన్‌సీసీ యువత, కళాశాల విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఇతర నియోజక వర్గాల్లో...

నకిరేకల్ నియోజక వర్గం నకిరేకల్‌లో ఇందిరా గాంధీ విగ్రహం నుండి బైపాస్ వరకు, మునుగోడు నియోజక వర్గంలో చండూర్ తహసీల్దార్ కార్యాలయం నుండి గుండ్ల పల్లి రోడ్ వరకు, దేవరకొండ నియోజక వర్గంలో దేవరకొండ పట్టణం డిండి ఎక్స్ రోడ్ నుండి డీఎస్పీ కార్యాలయం వరకు, మిర్యాలగూడ నియోజక వర్గంలో మిర్యాలగూడ ఎన్‌ఎస్‌పీ క్యాంప్ గ్రౌండ్ నుండి ప్రభుత్వ జూనియర్ కళాశాల వరకు, నాగార్జున సాగర్ నియోజక వర్గంలో నిడమనూరు మండలం జూనియర్ సివిల్ కోర్టు నుండి హాలీయా సెంటర్ వరకు 5 కే రన్ నిర్వహిస్తున్నట్లు ఈ ప్రకటనలో తెలిపారు.

ఆర్టీసీ విలీన ప్రక్రియను వేగవంతం చేయాలి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్



తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ ఆగస్టు 6 శాసనసభలో ఆమోదం పొందిన ఆర్టీసీ విలీన బిల్లు ప్రక్రియను వేగవంతం చేస్తూ విలీనం వల్ల కార్మికులకు జరిగే నష్టాలను నివారించి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు పెంచాలనీ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సీఐటీయూ అనుబంధం) నల్లగొండ డిపో గౌరవాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం నల్లగొండ డిపోలో ఎస్‌డబ్ల్యూఎఫ్ సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం నియమించిన విలీన కమిటీ చైర్మెన్, రాష్ట్ర ఫైనాన్స్ సెక్రటరీ రామకృష్ణారావుకి, ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ సజ్జనార్, ఆర్టీసీ చైర్మెన్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లకు ఇచ్చిన మెమోరాండం కాపీలను నల్లగొండ డిపోలో కార్మికులకు పంచారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ ఆర్టీసీ విలీనం పట్ల జరిగే లాభనష్టాలను కలుపుకొని దాదాపు 88 అంశాలను ఈ మెమోరాండంలో పందుపరిచనట్టు తెలిపారు. ప్రభుత్వం నియమించిన కమిటీ లో కార్మికసంఘాలకు చోటు కల్పించాలన్నారు. విలీన ప్రక్రియ త్వరితగతిన చేపట్టి కార్మికులకు విలీనం వల్ల నష్టం జరగకుండా ప్రభుత్వం సానుకూల దృక్పతంతో వ్యవ హరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రీజియన్ అధ్యక్షులు కందుల నర్సింహ, డిపో కార్యదర్శి బొడ స్వామి, రీజియన్ సహాయ కార్యదర్శి కే. శ్యామ్ సుందర్, డిపో ఉపాధ్యక్షురాలు రేవతి, కే. విజయ, జ్యోతిబసు, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

•ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



ఎస్ఎఫ్ఐ నల్లగొండ జిల్లా 44వ మహాసభలను సెప్టెంబర్ 2, 3 ,4 తేదీలలో హాలియలో నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లా విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహిస్తూ విద్యార్థుల సమస్యలపై సమస్యల పోరాటాలు నడుపుతున్న 250 ప్రతినిధులు ఈ మహాసభలో పాల్గొంటారని పేర్కొన్నారు. విద్యా రంగంలో ఎదురవుతున్న సమస్యలు, సవాళ్లపై చర్చించి భవిష్యత్‌లో చేపట్టబోయే పోరాటాల కార్యచరణను రూపొందించామన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు ముస్కు రవీందర్, గోపీనాథ్, నవీన్, బ్రహ్మం, మధు రాహుల్ తదితర విద్యార్థి నాయకులు పాల్గొన్నారు.

నేడు పెద్దవూరకు అల్లు అర్జున్, మంత్రి జగదీశ్‌రెడ్డి రాక

•అల్లుఅర్జున్ మామ కంచర్ల చంద్రశేఖర్‌రెడ్డి

•ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవం

•జిల్లా నుంచి ఆరుగురు ఎమ్మెల్యేలు హాజరు

నవతెలంగాణ-పెద్దవూర



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గ పెద్దవూర మండలంలోని బట్టుగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని కొత్తగూడెం గ్రామంలో అల్లు అర్జున్ మామ, కేసిఆర్ ఫౌండేషన్ చైర్మెన్, బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు కంచెర్ల చంద్రశేఖర్‌రెడ్డి 1.50 కోట్లతో ఏర్పాటు చేసిన కేసీఆర్ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ ప్రారంభోత్సవానికి సినిమా హీరో అల్లుఅర్జున్, జిల్లా మంత్రి గుంటకండ్ల జగదీశ్వెడ్డి రానున్నారు. దీనికి గాను మండలంలోని కొత్తగూడెం గ్రామంలో అల్లుఅర్జున్, మంత్రులు జగదీశ్వెడ్డి, కేటీఆర్ కటవుట్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి జిల్లా నుంచి ఆరుగురు ఎమ్మెల్యేలు, ఎంపీపీలు, జడ్పీటీసిలు, మున్సిపాలిటీ నాయకుల వస్తున్నట్లు తెలిపారు. అనుముల, గుర్రంపూడు మండలాలకు తక్కువ దూరంలో పెద్దవూర కేంద్రంగా ఉందని తెలిపారు. మండలం 26 పంచాయతీలకు దగ్గరగా కన్వెన్షన్ హాల్‌ను ఏర్పాటు చేయడం వల్ల అందరి అందుబాటులో ఉంటుందన్నారు. దాదాపు 12వేల మందికి భోజన సౌకర్యం కల్పిస్తున్నట్లు, ఇక్కడికి వచ్చిన ప్రతి ఒక్కరికి భోజనం, తాగునీళ్లు, వర్షం వస్తే తడవకుండా అన్నీ ఏర్పాట్లు చేశామని తెలిపారు. కేవలం మెయింట్ నెన్స్ ఖర్చులు తీసుకొని ఫంక్షన్ హాల్ ఉపయోగించు కోవచ్చని పేర్కొన్నారు. తాను జన్మించిన ఈ ప్రాంతం పెద్దవూర మండలంలో ప్రజలకు ఏదైనా ఒక మేలు చేద్దామనే ఆలోచన కలిగిందని, అందుకే ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. దీనికిగాను అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, శ్రీనివాస్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, చింతపల్లి సర్పంచ్ సుంకిరెడ్డి ప్రభావతి సంజీవరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సైదిరెడ్డి పాల్గొన్నారు.

శరణ్య గ్రీన్ హోమ్స్ కాలనీలో చోరీ

12తులాల బంగారం అపహరణ

నవతెలంగాణ-మిర్యాలగూడ




మిర్యాలగూడ పట్టణం బైపాస్ రోడ్డు వద్ద గల శరణ్య గ్రీన్ హోమ్స్ కాలనీలో గురువారం రాత్రి దొంగలు రెచ్చిపోయారు. తాళాలు వేసిన రెండు ఇండ్లలో చోరీ కి పాల్పడి ఓ ఇంటి నుండి 12 తులాల బంగారాన్ని అపహరించక పోయారని స్థానికులు తెలిపారు. శరణ్య గ్రీన్ హోమ్స్ కాలనీలో నివాసం ఉంటున్న రైల్వే ఉద్యోగి చెరుపల్లి శ్రీనివాసరావు భార్య పుట్టింటికి వెళ్లగా, అతను గురువారం రాత్రి విధులకు వెళ్ళిపోయాడు. అదే రాత్రి గుర్తుతెలియని దుండగులు ప్రధాన ద్వారం గడి విరగొట్టి లోనికి ప్రవేశించి బీరువాను తెరిచి 12తులాల బంగారం అపహరించకపోయారు. అదే కాలనీలో మరో ఇంట్లోకి ప్రవేశించారు. శుక్రవారం సదరు ఇంట్లో గృహప్రవేశం ఉండటం గమనార్హం. దీంతో ఆ ఇంట్లో ఏమి లభించకపోవడంతో దొంగలు రిక్త హస్తాలతో వెనుతిరి గారు, ఇంటి యజమానులు ఊపిరి పీల్చుకున్నారు... చోరీ పై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో నల్లగొండ నుంచి క్లూస్ టీమ్ వచ్చి ఆధారాలు సేకరించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రెండవ పట్టణ సిఐ నరసింహారావు తెలిపారు.

గ్రామ పంచాయతీలకు రూ.4 కోట్లు మంజూరు

•హర్ష వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

నల్లగొండ నియోజకవర్గంలోని 20 నూతన గ్రామపంచాయతీ భవనాల నిర్మాణం కోసం నాలుగు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయడం పట్ల నల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఇందుకు ముఖ్యమంత్రికి కేసీఆర్‌కు, పంచాయతీరాజ్ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు జిల్లా మంత్రివర్యులు గుంటకండ్ల జగదీశ్వెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.



బీఆర్ఎస్‌లో చేరికలు



నవతెలంగాణ-చివ్వెంల

మండలంలోని గుంపుల గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు కొణతం సైదిరెడ్డి ఆధ్వర్యంలో ముగ్గురు వార్డుమెంబర్లు, 200 మంది కాంగ్రెస్, బీజేపీ కార్యకర్తలు విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి సమక్షంలో బీఆర్ ఎస్‌లో చేరారు.అనంతరం సభలో మంత్రి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రవీంద్ర కుమార్‌నాయక్, భువనగిరి జెడ్పీ చైర్మెన్ సందీప్‌రెడ్డి,సూర్యాపేట జెడ్పీ వైస్‌చైర్మెన్ గోపగాని వెంకటనారాయణ, జెడ్పీటీసీ సంజీవ్‌నాయక్,బాబునాయక్,హనుమంతరావు,ఊట్కూరిసైదులు,గోవిందరెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

ప్రమోషన్స్, బదిలీలు చేపట్టి, మధ్యంతరభృతిని ప్రకటించాలి

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ప్రమోషన్స్, బదిలీలు చేపట్టి, మధ్యంతర భృతిని ప్రకటించాలని పీఆర్టీయూ మండల అధ్యక్షులు సంధ్యాల వినోద్ అన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయులకు పిఆర్టియు సంఘ సభ్యత్వం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలకు స్కావెంజర్ పోస్టులను భర్తీ చేయాలని, బదిలీలు, ప్రమోషన్స్ కోసం షెడ్యూల్ ప్రకటించాలని, పిఆర్సి అమలు కోసం కమిటీ ఏర్పాటు చేసి, మధ్యంతర భృతి ని ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి నల్లశ్రీనివాసులు, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు అల్లాడి సత్యనారాయణ, ఆసనాభాద చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి రాచూరి కృష్ణయ్య, అక్కినేపల్లి నాగమణి, వంగూరి యుగేందర్, సుదర్శన్, లింగయ్య పాల్గొన్నారు.

అమరవీరుల త్యాగాలను నేటి సమాజానికి తెలియజేస్తాం

- కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

అమరవీరుల త్యాగాలను నేటి సమాజానికి తెలుపుతామని, కల్లుగీత వృత్తిలో ఉపాధి - ప్రత్యామ్నాయ మార్గాలు ప్రచారం చేస్తూ వేలాది మందికి సామాజిక చైతన్యం కల్పిస్తామని కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు.శుక్రవారం స్థానిక పబ్లిక్ క్లబ్‌లో జరిగిన అమరుల యాదిలో సామాజిక చైతన్యయాత్ర ముగింపుసభలో ఆయన మాట్లాడారు.సర్దార్ సర్వాయి పాపన్న 373 వ జయంతి ఉత్సవాలు ఆగస్టు 2 నుండి 18 వరకు జయప్రదం చేయాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు అగష్టు 2న బొల్లగాని పుల్లయ్య 35 వ వర్ధంతి నుండి 18 న సర్వాయి పాపన్న జయంతి అమరుల యాదిలో పేరుతో జిల్లావ్యాప్తంగా నిర్వహించామని పేర్కొన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు గత 20 సంవత్సరాల నుండి కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామన్నారు. 2016 లో ఖిలాషాపురం నుండి గోల్కొండ కోటకు రాష్ట్ర బస్సు యాత్ర నిర్వహించామని 2017 లో పాపన్న యాదిలో పది యాత్రలు రాష్ట్రవ్యాప్తంగా జరిపామని తెలిపారు. 2018 లో పాపన్న సందేశ యాత్ర నిర్వహించి ముగింపుగా వివిధ సామాజిక సంఘాల నాయకులను ఆహ్వానించి ఉప్పల్ లో భారీ బహిరంగ సభ జరిపామని పేర్కొన్నారు. 2019 లో పాపన్న యాదిలో వెయ్యి సభలు నిర్వహించామని



చెప్పారు. లాక్డౌన్ లో సహితం 2020 లో లక్ష మందితో ఆన్లైన్ భహిరంగ సభ నిర్వహించామని తెలిపారు.కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కార్యదర్శులు ఎలుగురి గోవిందు, మడ్డి అంజిబాబు లు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను78 గ్రామాలలో ప్రచారం చేయడం జరిగిందన్నారు.కల్లుగీత కార్మికుల హక్కుల కోసం పోరాడి అమరులైన కామ్రేడ్ బొమ్మగాని దర్మ భిక్షం, యస్ ఆర్ దాట్ల, తొట్ల మల్సూర్, దేశిని చిన్న మల్లయ్య, పెరుమాండ్ల జగన్నాదం, బొల్లగాని పుల్లయ్య, వర్ధెల్లి బుచ్చి రాములు, బైరు మల్లయ్య తదితర సంఘ నాయకులను స్మరించుకుంటూ ఈ యాత్రలు. జరుగుతున్నాయని తెలిపారు. సామాజిక సేవకులు, సంఘ సంస్కర్తలు పూలే, సావిత్రి బాయి పూలే. నారాయణ గురు, పేరియార్ రామస్వామి, సాహు మహరాజ్, అంబేద్కర్ లాంటి మహానుబావుల జీవిత విశేషాలను నేటి తరానికి తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా సాంస్కృతిక, సేవా కార్య కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు.కేటీఆర్ గౌడ ఆత్మీయ సమ్మేళనంలో ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు.అన్నమాట ప్రకారం వారు అమలు చేయకపోతే సెప్టెంబర్‌లో హైదరాబాదులో వేలాది మందితో ఆందోళన కార్యక్రమం చేపడతామన్నారు.కార్యక్రమానికి ముందు కల్లు గీత కార్మిక సంఘం సీనియర్ నాయకులు కలగాని సోమయ్య జెండా ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అబ్బగానిభిక్షం, కొండ అన్నపూర్ణ, బాలగాని రేణుక,బోడపట్ల జయమ్మ,జెర్రిపోతుల కృష్ణ,బటిపల్లి నాగమల్లయ్య, జిల్లా సహాయ కార్యదర్శి తండ రమేష్,బుర్ర ఎలాగౌడ్, జిల్లా కమిటీ సభ్యులు నోముల వెంకన్న,బెల్లంకొండ ఇస్తారి, మండవ సైదులు, గుండగాని శ్రీనివాస్, దోనేటి పిచ్చయ్య, బొల్లపల్లి శ్రీను ,అబ్బగాని కాశయ్య,కారింగుల సైదమ్మ, బోడ సైదులు, కప్పల సత్యనారాయణ, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు కక్కిరేణి నాగయ్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, బొమ్మగాని మారయ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



సర్దార్ పాపన్న సేవలు చిరస్మరణీయం

- మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

బహుజన రాజ్యం కోసం జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహానీయుడు సర్వాయి పాపన్న అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కొనియాడారు.శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సర్వాయి పాపన్నగౌడ్ మహారాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాపన్న చిత్రపటానికి మంత్రి పూలమాలలేసి నివాళులర్పించారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ బహుజన బాంధవుడు సర్దార్ సర్వాయి పాపన్న స్ఫూర్తిగా రాష్ట్ర ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తోందని పేర్కొన్నారు.సర్వాయి పాపన్న యావత్ తెలంగాణ రాష్ట్రానికే గర్వ కారణమన్నారు.పాపన్న గౌడ్ తెలంగాణ వీరత్వానికి, పరాక్రమానికి ప్రతీక అన్నారు.బహుజన రాజ్యం కోసం జీవితాన్నే త్యాగం చేసిన గొప్ప మహానీయుడు సర్వాయి పాపన్న అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంకట్రావు,జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మెన్ నిమ్మల శ్రీనివాస్‌గౌడ్,మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ రామానుజులరెడ్డి,వైస్‌చైర్మెన్ పుట్ట కిషోర్, పోలీస్ అధికారుల సంఘం నేత రామచంద్రగౌడ్, మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు రాపర్తి శ్రీనివాస్ గౌడ్, అనంత యాదగిరిగౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకులు రాపర్తి శ్రీనివాస్‌గౌడ్, బైరు వెంకన్నగౌడ్, ఇతర కౌన్సిలర్లు, బీసీ నేతలు పాల్గొన్నారు.



పేట సిగలో మరో వినోద వేదిక

- నెరవేరిన మల్టీప్లెక్స్ సాకారం
- ఏషియన్ మల్టీప్లెక్స్‌ను ప్రారంభించిన మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

మెట్రో నగరాలకు దీటుగా అభివృద్ధిలో దూసుకుపోతున్న సూర్యాపేట సిగలో మరో వినోద వేదిక వచ్చి చేరింది.సినీ ప్రియులకు ఇది నిజంగానే గుడ్ న్యూస్. శుక్రవారం సూర్యాపేటలో మూడు స్క్రీన్‌లతో కూడిన ఏషియన్ మల్టీప్లెక్స్‌ను రాష్ట్ర మంత్రి జగదీశ్‌రెడ్డి ప్రారంభించారు. ఇప్పటికే డీ మార్ట్ మాల్‌గా, అటు మల్టీ ప్లెక్స్‌గా దీన్ని రూపొందించారు.హైదరాబాద్‌లో మల్టీప్లెక్స్‌లను మించి ఈ నిర్మాణం ఉంది.సకల సదుపాయాలతో ఓ రేంజ్‌లో దీన్ని రూపొందించామని యాజమాన్యం పేర్కొంది.మల్టీ ప్లెక్స్‌ను ప్రారంభించిన మంత్రి కాసేపు జైలర్ సినిమాను వీక్షించారు.

ఆర్టీసీ విలీనం చారిత్రాత్మకం

- కార్మికులను ఉద్యోగస్తులుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే
- కలిసి నడుద్దాం...ప్రతిఫలాలు అనుభవిద్దాం
- రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

టీఎస్‌ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తూ సీఎం కేసీఆర్ తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి కొనియాడారు.శుక్రవారం స్థానిక డిపోలో ఆర్టీసీ కార్మికులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిపో అవరణలో విశ్రాంత ఉద్యోగుల కోసం నిర్మించనున్న భవనానికి శంకుస్థాపన చేశారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కార్మికులను ఉద్యోగస్తులుగా మార్చిన ఘనత దేశంలో ముఖ్యమంత్రి కేసీఆర్‌కు మాత్రమే దక్కుతుందన్నారు.ప్రజల కష్టనష్టాలు తెలిసిన కార్మిక పక్షపాతి ముఖ్యమంత్రి కేసీఆర్ అని చెప్పారు.ఆర్టీసీ,ఇతర ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేటు పరం చేయడానికి గత పాలకులుగా ఉన్న చంద్రబాబు యత్నాలను, ప్రపంచ బ్యాంక్ షరతులకు భయపడి నోరు మెదపని అప్పటి కేంద్ర ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ ప్రయత్నాలను అడ్డుకుంది కేసీఆర్ మాత్రమేనన్నారు.మోడీ పాలనలో ప్రభుత్వరంగ సంస్థలు నిర్వీర్యం అయ్యాయన్నారు. ఎల్ఐసీని ఇప్పటికే ప్రయివేట్ పరం చేసిన కేంద్ర ప్రభుత్వం విద్యుత్‌రంగాన్ని, ఇతర ప్రభుత్వరంగ సంస్థలను



ప్రయివేట్‌పరం చేయడానికి చేసిన,చేస్తున్న ప్రయత్నాలకు బీఆర్ఎస్ పూర్తి వ్యతిరేకమన్నారు.మాట ఇస్తే మడమ తిప్పని నేత కేసీఆర్‌తోనే ఆర్టీసీ కార్మికుల ఆకాంక్షలు నెరవేరనున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అండగా కలిసి నడుద్దాం...ప్రతి ఫలాలు అనుభవిద్దామని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా బస్టాండ్ ఆవరణలో ఉన్న అంతర్గత రహదారి ని త్వరలోనే నిర్మిస్తానని హామీ ఇచ్చిన మంత్రి, ప్రభుత్వ ఉద్యోగులుగా మారిన ఆర్టీసీ కార్మికులకు శుభాకాంక్షలు తెలిపారు.



ఎంపీడీఓకు సన్మానం

నవతెలంగాణ-నాగారం

మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఇటివల ఉత్తమ ఎంపీడీవోగా ఎంపికైన జీ.శోభారాణిని శుక్రవారం సమాచార హక్కు వికాస సమితీ జిల్లా అధ్యక్షులు గుంటకండ్ల ముకుందారెడ్డి ఆద్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సమాచార హక్కు వికాస సమితీ జిల్లా అధ్యక్షులు గుంటకండ్ల ముకుందారెడ్డి మాట్లాడుతూ విధులపట్ల అంకిత భావంతో పనిచేసి, ప్రజలకు ఉత్తమ సేవలు అందించిన వారికి ఎల్లప్పుడు గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సమాచార హక్కు జిల్లా కార్యదర్శి వేముల రామ్మూర్తి, నియోజకవర్గ కార్యదర్శి చిత్తలూరు యాదగిరి, మండల అధ్యక్షులు చిగుళ్ల ప్రశాంత్, మండల కార్యదర్శి బొమ్మగాని యాదగిరి, మండల ఉపాధ్యక్షులు గంగయ్య, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కేసీఆర్ సభకు వేలాదిగా తరలిరండి

- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

నవతెలంగాణ-పెన్‌పహాడ్

సీఎం కేసీఆర్ సభకు వేలాదిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పిలుపునిచ్చారు. మండల కేంద్రంతో పాటుగా మండల పరిధిలోని మాచారం, దుపాడు, మోరసకుంట గ్రామాలలో పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి యుగంధర్ ఆధ్వర్యంలో శుక్రవారం మంత్రి జగదీశ్‌రెడ్డి ఆదేశాల మేరకు నిర్వహించిన పార్టీ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కలెక్టరేట్, మెడికల్ కాలేజ్, ఎస్పీ ఆఫీస్, మోడల్ మార్కెట్ భవనం, బిఆర్ఎస్ కార్యాలయాలను ప్రారంభించనున్న సందర్భంగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు మండలంలోని వివిధ గ్రామాల నుండి ప్రజలు భారీగా తరలి వచ్చి విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ లు వెన్న సీతారాంరెడ్డి, నాతాల జానకిరాంరెడ్డి, జిల్లా నాయకులు మామిడి అంజయ్య, బిట్టు నాగేశ్వరరావు, బొబ్బయ్య, ఎంపీటీసీ ఊరుకొండ జానకమ్మరాధాకృష్ణ, కోఆప్షన్ సభ్యుడు షేక్ రఫీ, పొదిల నాగార్జున, దంతాల వెంకన్న, గుగ్గిళ్ళ సోమయ్య ఒగ్గు గోపి, జడ వీరయ్య రవి పాల్గొన్నారు.

బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు ఒక్కటే

- బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి

నవతెలంగాణ-చివ్వెంల

బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండు పార్టీలు ఒక్కటేనని,బీఆర్ఎస్ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తుందని కేంద్రమంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి అన్నారు. ఈనెల 27న బీజేపీ ఆధ్వర్యంలో ఖమ్మంలో బహిరంగ సభ ఏర్పాట్లను చూసేందుకు కేంద్రమంత్రి,బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి శుక్రవారం రోడ్డు మార్గాన హైదరాబాద్ నుంచి ఖమ్మం వెళ్తు మార్గమధ్యలో చివ్వెంల మండల ఐలాపురం స్టేజి వద్ద బీజేపీ నాయకులు సంకినేని వరుణ్‌రావు ఆధ్వర్యంలో కిషన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. అనంతరం కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ హైదరాబాద్ రింగ్ రోడ్లను ఓ ప్రయివేట్ సంస్థకు దారాదత్తం చేయడం,భూములను పెద్దఎత్తున వేలం వేయడం, నాలుగు నెలల ముందే లిక్కర్‌షాప్‌కు టెండర్లు వేయడం, అన్ని రకాలుగా ఈ ప్రభుత్వం ప్రజాధనాన్ని దుర్వినియోగం పాలు చేసిందన్నారు.తెలంగాణలో కేసీఆర్ పాలన పోవాలంటే, తెలంగాణ రాష్ట్రంలో కల్వకుంట్ల కుటుంబం పరిపాలన పోవాలంటే, ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీని ఆదరించాలని కోరారు. నరేంద్రమోడీకి ప్రజలందరూ అండగా ఉండాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ జిల్లా అధ్యక్షుడు భాగ్యరెడ్డి, భారతీయ జనతా పార్టీ యువమోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి సంకినేని వరుణ్ రావు, సూర్యాపేట నియో జకవర్గ కన్వీనర్ కర్నాటికిషన్, నల్లగొండ పార్లమెంటరీ పార్టీ కన్వీనర్ తుక్కాణి మన్మధరెడ్డి, మండల అధ్యక్షులు పేర్వాల లక్ష్మణరావు, తుంగతుర్తి కన్వీనర్ కాపు రవికుమార్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు ధరావత్ శ్రీనువాస్‌నాయక్, మండల ప్రధాన కార్యదర్శి జంపాల వెంకటేశ్వర్లు, బిట్టు నాగరాజు, మండల బీసీ మోర్చా అధ్యక్షులు పెద్దపోలు రాజశేఖర్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు మర్రి వెంకన్న, మండల పార్టీ ఉపాధ్యక్షులు కొనకంచి



అంజయ్య,ధరావత్ రవి, బానోత్ మస్తాన్ పాల్గొన్నారు.



గ్రామపంచాయతీ రికార్డుల పరిశీలన

నవతెలంగాణ-చివ్వెంల

జూనియర్ పంచాయతీ కార్యదర్శులసర్వీసు రెగ్యులరైజేషన్ ప్రక్రియ లో భాగంగా డీపీఓ యాదయ్య శుక్రవారం మండలంలోని మోదినిపురం, గుంజలూరు,తుల్జారావు పేట,వల్లభాపురం,ఉండ్రుగొండ గ్రామ పంచాయతీలలో రికార్డులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో ఎంపీవో గోపి, సర్పంచులు దొంగరి కోటేశ్వర రావు,జనార్దన్‌రెడ్డి, హనుమంతరావు, నాగలక్ష్మి, పల్లేటి శైలజ నాగయ్య, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు బక్కయ్య, సంతోష్, అశోక్, మధు, కవిత తదితరులు పాల్గొన్నారు.

'కేసీఆర్‌ది మాటల గారడి ప్రభుత్వం'

నవతెలంగాణ-మునగాల

కేసీఆర్ ప్రభుత్వం మాటల గారడితో ప్రజలను మభ్యపెడుతుందని తెలుగు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు విమర్శించారు. ఇటీవల నారాయణగూడెంలో విద్యుధ్ఘాతానికి గురై మరణించిన తాళ్ళపాక రాంబాబు కుటుంబాన్ని శుక్రవారం పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాంబాబు చిన్న వయస్సులోనే కరెంట్ షాక్‌కు గురై అర్థాంతరంగా మృతి చెందటం బాధాకరమన్నారు. ప్రమాదశాత్తు మరణించిన కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవటం లో పూర్తిగా విఫలమవు తుందని



ఆరోపించారు. తెలుగు రైతు సంఘం ఎల్లవేళలా బాధిత కుటుంబాలకు అండగా వుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కోదాడ నియోజకవర్గ ఇంచార్జి ఓరుగంటి ప్రభాకర్, పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు కొల్లు నర్సయ్య, కార్యదర్శి గుండు నాగేశ్వరరావు, మునగాల, చిలుకూరు మండల శాఖల అధ్యక్షులు నాదెళ్ల గోపాలరావు, సాతులూరి గురవయ్య, ఉపాధ్యక్షులు అడిదెల సుబ్బారెడ్డి, మునగాల గ్రామశాఖ అధ్యక్షులు వేట అశోక్ పాల్గొన్నారు.

భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి మండల అధ్యక్షునిగా మచ్చ శ్రీను

నవతెలంగాణ-గరిడేపల్లి

భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు కుర్ర గోపియాదవ్ అధ్యక్షతన రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ సమక్షంలో నిర్వహించిన మండల సమావేశంలో భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి మండల అధ్యక్షుడిగా మచ్చ శ్రీను, ఉపాధ్యక్షులుగా గంధం గంగయ్య, ప్రధాన కార్యదర్శిగా గుగులోతు జలంధర్ నాయక్ లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేష్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షుడు మీ పై ఉంచిన గురుతర బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుర్రం నరేష్ రెడ్డి, నర్రా లక్ష్మీనారాయణ, గొడుగు సైదులు, ప్రధాని సైదులు పాల్గొన్నారు.



వినూత్నమైన చిత్రాలతో ఆకట్టుకుంటున్న అప్పిరెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

ప్రజా ప్రయోజనార్థం నిర్మించే సందేశాత్మక చిత్రాలు, వినూత్నమైన ఆలోచనతో తీసే చిత్రాలను తప్పనిసరిగా స్వాగతించాలని ఉప్పునురి వెంకట్‌రెడ్డి అన్నారు. అన్నెపురెడ్డి అప్పిరెడ్డి, వెంకటరెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో నిర్మించిన మిస్టర్ ప్రెగ్నెంట్ చిత్రాన్ని పట్టణంలోని విష్ణు రామ్ థియేటర్‌లో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పట్టణానికి చెందిన అప్పిరెడ్డి, వెంకట్‌రెడ్డి బ్రదర్స్ మంచి సినిమాలను తీస్తూ ప్రజా



ఆదరణ పొందడం అభినందనీయమన్నారు. గ్రామీణ ప్రాంతాల నేపథ్యం ఆధారంగా చేసుకుని సినిమాలు తీస్తూ, తెలంగాణ పండుగ, విశిష్టతను తెలిపేలా మంచి పాటలను చిత్రీకరిస్తూ పట్టణానికి మంచి పేరు తీసుకు వస్తున్నారని, ఇదే ఆదరణ పట్టణ ప్రజలు కూడా వారిపై చూపించాలని కోరారు. అప్పిరెడ్డి యువసేన ఆధ్వర్యంలో ఖమ్మం క్రాస్ రోడ్ నుండి విష్ణు రామ్ థియేటర్ వరకు భారీగా ర్యాలీ నిర్వహించి తమ అభిమానాన్ని చాటు కున్నారు. ఈ కార్యక్రమంలో కత్రం వీరారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, నరేష్, అప్పి రెడ్డి యువసేన నాయకులు గుండు సతీష్, అనంత నరేష్, గౌతమ్, విజయ్, తేజ, భరత్, అఖిల్, సంతోష్, సాయి, బ్రహ్మం, తదితరులు పాల్గొన్నారు.

20న సీఎం కేసీఆర్ సభ

నవతెలంగాణ-చివ్వెంల

ఈనెల 20న సూర్యాపేటలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని దేవరకొండ ఎమ్మెల్యే రవీందర్‌కుమార్, భువనగిరి జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని వివిధ గ్రామాలలో పర్యటించి గ్రామ శాఖ అధ్యక్షులు, ముఖ్య నాయకులతో సమావేశాలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యాపేటలో మెడికల్ కాలేజీ ,నూతన కలెక్టరేట్ భవనం, ఎస్పీ కార్యాలయంతో పాటు బీఆర్ఎస్ కార్యాలయాన్ని కేసీఆర్ ప్రారంభించిన అనంతరం బహిరంగసభలో పాల్గొంటారని తెలిపారు. పలు కార్యక్రమాల్లో బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు జూలకంటి జీవన్‌రెడ్డి, జెడ్పీటీసీ భూక్యా సంజీవ్‌నాయక్,మాజీ ఎంపీపీ రౌతు నర్సింహారావు, ధరావత్ బాబునాయక్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు రావిచెట్టు సత్యం, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఊట్కూరి సైదులు, బీఆర్ఎస్ యువజన విభాగం మండల ఉపాధ్యక్షుడు భూక్యానాగునాయక్, కో ఆప్షన్ సభ్యులు దస్తగిరి, కలకొండ శ్యాంసన్ పాల్గొన్నారు.



చెరువు శిఖం భూమిలో ఆక్రమణకు ప్రయత్నం

- అడ్డుకున్న రెవెన్యూ అధికారులు

నవతెలంగాణ-కోదాడరూరల్

పెద్ద చెరువు శిఖం భూమి లో శుక్రవారం కొందరు అక్రమ కట్టడాలకు పాల్పడ్డారు. పట్టణంలోని 12వ వార్డులో ఆర్ఎస్‌వీ ఫంక్షన్ హాల్ పక్కన గల స్థలంలో కొందరు వ్యక్తులు ఫెన్సింగ్ వేసేందుకు ప్రయత్నించారు. తమకు మునక పట్టాలు వున్నాయని ఆక్రమణకు దిగారు. దీనిని గమనించిన స్థానికులు రెవెన్యూ అధికారులకు, ఎన్ఎస్పి, మున్సిపల్ అధికారులకు సమాచారం అందించారు. దీనితో ఆర్ఐ నగేష్, ఎన్ఎస్పి విశ్వనాథ్, మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారి రామారావు అధికారులు అక్కడకు చేరుకొని ఆక్రమనను అడ్డుకున్నారు. ఆ స్థలంలో చేపడుతున్న నిర్మాణానికి సంబంధించిన ఎన్ఓసీ చూపించాలని కోరగా వారు నిరాకరించారు. దీనితో నిర్మాణాలు నిలిపి వేయించారు.

గొర్రెల పెంపకందారులకు జీవనాధారం కల్పించాలి

నవతెలంగాణ-చిలుకూరు

గొర్రెల పెంపకందారులకు జీవనాధారం కోల్పోతున్నామని శుక్రవారం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ వీ.సరితకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన గొర్రెల పెంపకం దారులమైన తమకు పశువులను మేపుకొనుటకు ప్రభుత్వం బేతవోలు కొండాపురం గ్రామాల మధ్యలో ఉన్న గ్రామాల సర్వే నెంబర్ 472లో 35 ఎకరాల కందిరేని గుట్టను ఇచ్చారని తెలిపారు. ఆ గుట్టను కొండాపురం బేతావోలు గ్రామాలకు చెందిన కొంతమంది జెసిబిల సహాయంతో ట్రాక్టర్ల ద్వారా ఒక ట్రాక్టర్ 700 రూపాయలతో మట్టిని తోలుకుంటూ అమ్ముకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలా చేయడం వలన గుట్టలు తరిగిపోయి తమ పశువులకు మేత కరువు అయ్యే సమస్య వస్తుందని తెలిపారు కోదాడ ఎమ్మెల్యేకు జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు అందిస్తామని తెలిపారు. ఈ విషయంపై స్పందించి తమకు న్యాయం చేయాలని కోరారు.

రాత పరీక్ష లేకుండా సెకండ్ ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలి

భువనగిరిరూరల్ : ప్రభుత్వం రెండవ ఏఎన్ఎంలకు రాత పరీక్షలు లేకుండా రెగ్యులర్ చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు ధనమ్మ కోరారు. శుక్రవారం కలెక్టరేట్ ఎదుట నిర్వహించిన సమ్మెలో ఆమె పాల్గొని మాట్లాడారు. 2014 జూన్ 27వ తేదీన తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పుడు అవుట్‌సోర్సింగ్,కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదన్నారు. ఆరోగ్య ఉపకేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న మమ్మల్ని కాంట్రాక్టర్లు, ఎన్‌హెచ్ఎం ఉద్యోగులను చిన్నచూపు చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కె.కవిత, పద్మ, నీలిమ, సబిత పాల్గొన్నారు.



రూ.10 వేల ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-వలిగొండరూరల్

ఏజేఆర్ సేవా ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి సహకారంతో ఏదుళ్ళగూడెం గ్రామానికి చెందిన గూడూరు పాండురెడ్డి చనిపోయారు. వాట్సాప్ గ్రూప్‌లో చూసి వెంటనే స్పందించి ఆ కుటుంబ సభ్యులకి ఫోన్ చేసి ఆ కుటుంబాన్ని పరామర్శించి, ఏజేఆర్ టీముని పంపించి రూ.10 వేల ఆర్థికసాయం అందజేశారు.





ఉత్తమ ప్రతిభ కనబరిచిన

105 మంది అధికారులకు రివార్డులు అందజేత

- రాచకొండ కమిషనరేట్ సీపీడీఎస్ చౌహాన్

నవతెలంగాణ-భువనగిరిరూరల్

రాచకొండ పోలీస్ కమిషరేట్ పరిధిలో తమ విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అన్ని స్థాయిల 105 మంది అధికారులకు రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో శుక్రవారం రాచకొండ సీపీడీఎస్ చౌహాన్ క్యాష్ రివార్డులతో పాటు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకి సేవలు అందించే విషయంలో రాజీ పడకూడదన్నారు. విధుల నిర్వహణలో సాంకేతికతను ఉపయోగించాలని, సామాజిక భాగస్వామ్య కార్యక్రమాల ద్వారా ప్రజలతో మమేకంకావాలని సూచించారు. ప్రజా సహకారం, సమర్థవంతమైన పని తీరు ద్వారా మాత్రమే శాంతి భద్రతలను అదుపులో ఉంచడం సాధ్యం అవుతుందని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణ, అత్యవసర ప్రతిస్పందన, పౌర ఫిర్యాదుల సత్వర పరిష్కారం, మహిళల భద్రత, ట్రాఫిక్ నిర్వహణ మొదలైనవాటి గూర్చి వివరించారు. వినూత్నమైన విధానాలు, సురక్షితమైన కమ్యూనిటీల ఏర్పాటు కోసం, కావాల్సిన లక్ష్యాలను సాధించడంలో విజయవంతమైనవిగా గుర్తించబడ్డ విధానాలను పాటించాలని సూచించారు. అధికారులు అందరూ తమ విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ చూపించాలని ప్రోత్సహించారు. టెలికాం సర్వీస్ ప్రొవైడర్స్ నోడల్ ఆఫీసర్లు పోలీసు డిపార్ట్‌మెంటుకు అందిస్తున్న సేవలను కొనియాడారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన వివిధ ర్యాంకుల్లో ఉన్న మొత్తం 105 మంది సిబ్బందిని సత్కరించారు. మే 2023 నుండి జూలై 2023 వరకు రాచకొండ కమిషనరేట్ పరిధిలో పేరుమోసిన నేరస్తులు, అంతర్రాష్ట్ర నేరస్తులను, చైన్‌స్నాచర్లు, ప్రాపర్టీ నేరస్తులు, డ్రగ్స్ సరఫరా చేసే నేరస్తులు, సైబర్ నేరస్తులు, వైట్ కాలర్ నేరస్తులను అరెస్టు చేసి, వారికి జ్యుడీషియల్ కస్టడీ విధించి పీడీయాక్టు నమోదు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డీసీపీ ధరావత్ జానకి, యాదాద్రి భువనగిరి జిల్లా డీసీపీ రాజేష్‌చంద్ర, ఎస్ఓటీ డీసీపీ గిరిధర్, డీసీపీ క్రైమ్స్ అరవింద్‌బాబు, ఉమెన్ సేఫ్టీ డీసీపీ ఉషారాణి, డీసీపీ అడ్మిన్ ఇందిర, సీసీఆర్‌బీ ఏసీపీ సుమన్‌కుమార్ పాల్గొన్నారు.



గృహలక్ష్మీ పథకం దరఖాస్తులపై అధికారుల సర్వే

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూరు మున్సిపాలిటీతో పాటు మండలంలో గృహలక్ష్మీ పథకంలో పేద ప్రజలు చేసుకున్న దరఖాస్తులపై మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీ అధికారులు సర్వే ప్రారంభించారు. వచ్చిన దరఖాస్తులను పరిశీలించి దరఖాస్తులదారుల ఇళ్లకు వెళ్లి స్వంత స్థలం ఉందా, గృహలక్ష్మి పథకానికి అర్హులు కాదా అన్నది సర్వే చేస్తున్నారు. గృహలక్ష్మి పథకం కోసం మున్సిపాలిటీ పరిధిలో 741 దరఖాస్తులు, మండలంలో 725 దరఖాస్తులు వచ్చాయి. మున్సిపాలిటీలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ పర్యవేక్షణలో సర్వే కోసం నాలుగు టీంలు ఏర్పాటు చేశారు. మండలంలోని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, ఆర్ఐ, సీనియర్ అసిస్టెంట్, సర్వేయర్ దరఖాస్తులతో ఇంటింటికి వెళ్లి పరిశీలన చేస్తున్నారు. సోమవారం వరకు దరఖాస్తుల పరిశీలన, సర్వే పూర్తి చేయనున్నట్టు మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, తహసీల్దార్ రాంప్రసాద్ తెలిపారు.



చెన్నని రవి కుటుంబానికి ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని కక్కిరేణి గ్రామానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు చెన్నని రవి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయనకు భార్య ముగ్గురు కూతుర్లు ఉండడంతోపాటు పేదరికం కూడా వెంటాడుతుండడంతో విషయం తెలుసుకున్న తెలుగు దినపత్రిక రిపోర్టర్ మద్దెగల్ల నరసింహ వారి కుటుంబానికి ఎలాగైనా సహకారం అందించి, మేమున్నామన్న భరోసా కల్పించాలనే ఉద్దేశంతో అందుబాటులో ఉన్న అన్ని వాట్సాప్ గ్రూపులలో ఆ కుటుంబం యొక్క స్థితిగతులను చెపుతూ ఆర్థిక సహాయం అందించాలని పోస్ట్ ఫార్వర్డ్ చేయగా స్పందించిన వాట్సప్ గ్రూపులోని సభ్యులు అందించిన 37,600 రూపాయలను రవి కుటుంబ సభ్యులకు శుక్రవారం అందజేశారు. చెన్నని రవి చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్,అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ కో కన్వీనర్ సుక్క శ్రవణ్‌కుమార్, కమిటీ సభ్యులు కక్కిరేణి విజయ్‌కుమార్, ఏలూరి రవి, మేడి సంతోష్ కుమార్, సామాజిక కార్యకర్త వేముల సైదులు, గ్రామ యువకులు కన్నెబోయిన వెంకటేశ్వర్లు, వెంకన్న, నరేష్, బోడ సైదులు , దుబాసి వెంకన్న, నల్ల పాపయ్య, ఈదులకంటి శివకుమార్, ముసోజు నరేష్, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పాలి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌పై రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పాలని సర్పంచులఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సురివి యాదయ్యగౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం అల్లందేవి చెరువు గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో అల్లందేవి చెరువు గౌడ సంఘం నాయకులు సుర్వి నర్సింహాగౌడ్, శంకరయ్యగౌడ్,తిరుపతిగౌడ్,అఖిలభారత యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు సుర్వి లింగస్వామిగౌడ్, వినోద్‌గౌడ్, శ్రీకాంత్‌గౌడ్, తిరుపతయ్యగౌడ్,వెంకటయ్యగౌడ్, జంగయ్యగౌడ్,పాలకూరి రాజు, లింగస్వామి తదితరులు పాల్గొన్నారు.



బహుజన ఆత్మగౌరవానికి ప్రతీక సర్వాయి పాపన్నగౌడ్

- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

బహుజనుల ఆత్మగౌరవానికి, ధీరత్వానికి ప్రతీక అయిన శ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ సబ్బండ వర్గాల సమానత్వం, వారి సంక్షేమం కోసం ఎనలేని కృషి చేశారని కలెక్టర్ టి.వినయ్‌కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373 వ జయంతి సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలలో ఆయన చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అడిషనల్ కలెక్టర్ భాస్కర్‌రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి భూక్యా మాన్యానాయక్, జిల్లా బీసీ సంక్షేమ అధికారి యాదయ్య, జిల్లా ఎక్సైజ్ అధికారి నవీన్‌కుమార్,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శ్యాంసుందర్, జిల్లా పరిశ్రమల అధికారి శ్రీలక్ష్మి, జిల్లా ఉద్యానవన అధికారి అన్నపూర్ణ,బీసీ కులసంఘం నాయకులు ఏశాల అశోక్, కొత్త నర్సింహ, అధికం లక్ష్మీనారాయణగౌడ్, బోలగాని జయరామ్‌గౌడ్, కడారి వెంకటేశ్, మాటూరి అశోక్, బట్టు రామచంద్రయ్య, శివనాగేశ్, స్టాండింగ్ కమిటీ చైర్మెన్ టి.అనూరాధ పాల్గొన్నారు.

భువనగిరి మండలంలోని హనుమాపురం గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని భువనగిరి శాసనసభ్యులు పైళ్ల శేఖర్‌రెడ్డి,ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామియాదవ్, జెడ్పీటీసీ సూబ్బూరు బీరు మల్లయ్యతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 1650 ఆగస్టు 18 న ప్రస్తుత జనగామ జిల్లా రఘునాథ పాలెం మండలం ఖిలాషా పూర్ గ్రామంలో నాసగోని ధర్మన్నగౌడ్, సర్వమ్మ దంపతులకు జన్మించాడని చిన్నప్పుడే తండ్రి మరణించడంతో తల్లి పెంపకంలో



భువనగిరిలో...

గరాబంగా పెరిగాడాని తల్లి కోరిక మేరకు కులవృత్తిని చేపట్టి కల్లు గిసేవడని కులవృత్తి చేస్తూనే అప్పటి ముస్లిం నవాబుల దరాగతాలను ఎండగడుతూ గెరిల్లా సైన్యాన్ని ఏర్పరచుకొని వారిపై తిరుగుబాటు చేశారన్నారు. తెలంగాణ ప్రభుత్వం



ఆలేరులో..

వచ్చాక సర్దార్ పాపన్న గౌడ్ జయంతిని , వర్ధంతిని అధికారికంగా నిర్వహించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మెన్ డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా కన్వీనర్ కొలుపుల అమరేందర్, గ్రామ సర్పంచ్ చిందం మల్లికార్జున్,ఎంపీటీసీ సామలవెంకటేశ్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బోలగాని జయరాములు, బీఆర్ఎస్ మండలఅధ్యక్షుడు కార్యదర్శులు జనగాం పాండు, ఓం ప్రకాష్‌గౌడ్, నాయకులు జడల యషీల్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు ర్యాకల శ్రీనివాస్, రంపాలి నగేష్, లక్ష్మీనారాయణగౌడ్ పాల్గొన్నారు.

ఆలేరుటౌన్: పేదల హక్కుల సాధన కొరకు సర్దార్ సర్వాయి పాపన్న పోరాడారని రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి అన్నారు. ఆలేరు పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, ఆలేరు మాజీ శాసనసభ్యులు, జెడ్పీ ఫ్లోర్ లీడర్, డాక్టర్ కుడుదుల నగేష్,బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, మాజీ శాసనసభ్యులు బూడిద భిక్షమయ్యగౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వవిప్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న బహుజనుల కోసం చేసినటువంటి పోరాటాలను వారి స్ఫూర్తిని కొనియాడారు. యువత పాపన్నను ఆదర్శంగా తీసుకొని సమ సమాజ స్థాపన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మెన్ రెడ్డి శ్రీనివాస్,పురపాలక సంఘం చైర్మెన్ వస్పరి శంకరయ్య, గౌడసంఘం అధ్యక్షులు ఘనగాని శంకర్‌గౌడ్, గనాగాని నరసింహులుగౌడ్, సీస మహేశ్వర్‌గౌడ్,మాజీ మార్కెట్ కమిటీ చైర్మెన్ గడ్డమీద రవీందర్‌గౌడ్, బీఆర్ఎస్ పట్టణ అధ్య క్షుడు పుట్ట మల్లేష్, గౌడ్ మోటకొండూరు వైస్‌ఎంపీపీ ఇల్లెందుల మల్లేష్‌గౌడ్,పీఏసీఎస్ చైర్మెన్ మొగులగాని మల్లేష్‌గౌడ్,పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ చింతకింది చంద్రకళ, డాక్టర్‌మురహరి, మార్కెట్ డైరెక్టర్ పాషికంటి శ్రీనివాస్, మండల కో ఆప్షన్ సభ్యులు, ఎండి.గౌస్,గ్రంథాలయాల డైరెక్టర్ బాలస్వామి, కోఆప్షన్ సభ్యులు సీస రాజేష్‌గౌడ్, మొరిగాడు బాలరాజు గౌడ్, గణగాని రాము గౌడ్, దూడల చంద్రమౌళి గౌడ్, కౌన్సిలర్ బేతి రాములు, దయ్యాల సంపత్ ,ముదిగొండ శ్రీకాంత్ , పల్లె సంతోష్ గౌడ్ పాల్గొన్నారు.

21న ధర్నాను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-భువనగిరిరూరల్

యాదాద్రి భువనగిరి జిల్లావ్యాప్తంగా ఉన్న భూ సమస్యలు, స్థానిక ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 21న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న మహా ధర్నాలో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. శుక్రవారం భువనగిరి మండల పరిధిలోని అనాజిపురం గ్రామంలో పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో గతంలో ఇంటి స్థలాలకు పట్టా సర్టిఫికెట్లు ఇచ్చి వారందరికీ స్థలాలు పంపిణీ చేయని గ్రామాలు చాలా ఉన్నాయని వారందరికీ వెంటనే స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఇంటి నిర్మాణానికి స్థలం లేని పేదలందరికీ ప్రభుత్వం 125 గజాల స్థలాన్ని ఇచ్చి నిర్మాణానికి రూ.5 లక్షలివ్వాలని కోరారు. జిల్లాలో ఐదు మండలాల్లో కొనసాగుతున్న భూ పంపిణీ నిషేధం ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న బునాదిగాని కాలువ, భీమలింగం కాలువ, ధర్మారెడ్డిపల్లి కాలువ, ఆసిఫ్ నగర్ కాలువ పెండింగ్ పనులను వెంటనే పూర్తి చేసి బస్వాపురం ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను మళ్లించేందుకు వెంటనే ప్రణాళిక రూపొందించి నిధులు విడుదల చేయాలని కోరారు. మండలంలోని అనాజిపురం,రావిపహాడ్ గ్రామాల మధ్యలో ఉన్న చిన్నేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం వెంటనే చేపట్టాలని కోరారు. జిల్లాలో వర్షాల వల్ల ప్రజల రాకపోకలకు ప్రమాదంగా మారిన చోట నూతన కల్వర్టులు, బ్రిడ్జిలు నిర్మించాలని డిమాండ్ చేశారు. భువనగిరి పట్టణంలో ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. భువనగిరి జిల్లా కేంద్ర ఆస్పత్రిని ఆధునీకరించి,



విస్తరించి 300 పడకల ఆస్పత్రిగా మార్చాలని, అన్ని రకాల జబ్బులకు వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గృహలక్ష్మి పథకంలో సామాజిక తరగతులకు ఇచ్చే ఆర్థిక సహకారాన్ని గ్రామసభల ద్వారా లబ్దిదారులను ఎంపిక చేయాలని, యాదగిరిగుట్ట చుట్టూ వెలిసిన వెంచర్లలో గ్రామ అవసరాల కేటాయించిన 10 శాతం భూములలో పేదలకు ప్రభుత్వం డబుల్‌బెడ్రూం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. పడావుబడిన భూములను పేదలకు పంచాలనే డిమాండ్స్‌తో నిర్వహిస్తున్న మహాధర్నాలో అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ సమావేశంలో మండలకార్యదర్శి దయ్యాల నర్సింహ, మండల కార్యదర్శి వర్గసభ్యులు ఎదునూరి మల్లేశం, మండల కమిటీ సభ్యులు గునుగుంట్ల శ్రీనివాస్, శాఖా కార్యదర్శులు అబ్దుల్లాపురం వెంకటేశ్,ఏదునూరి వెంకటేశం, ముచ్చపతి బాలయ్య సభ్యులు ఎండి.జహంగీర్, బొల్లేపల్లి కిషన్, గంగనబోయిన బాలకృష్ణ, ఎండి రఫీ లు పాన్నారు.

మృతుడి కుటుంబానికి 50 కేజీలు బియ్యం అందజేత

నవతెలంగాణ-తుర్కపల్లి

మండలంలోని వెంకటాపురం గ్రామంలో పెయింటర్ కార్మికుడు పల్లెపాటి కిరణ్ మృతి చెందగా ఆ కుటుంబానికి పలుగుల మైసమ్మ తల్లి పెయింటర్ సీఐటీయూ యూనియన్ తరపున 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు పోతరాజు జహంగీర్, యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శిలు మేడిపల్లి రాజు, ఉత్కూరి సంతోష్ ,ఉపాధ్యక్షులు శ్రీను, కోశాధికారి శ్రీశైలం, సహాయ కార్యదర్శి ఎండి యూనిస్, కమిటీ సభ్యులు వినోద్,కళాఖర్, శంకర్,తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు చేతికర్రలు పంపిణీ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

రామాజీపేట గ్రామ పంచాయతీ కార్యాలయలో శుక్రవారం డాక్టర్‌లో ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఫౌండేషన్ నిర్వాహకురాలు సుశీలాదేవి, సర్పంచ్ మొగిలిపాక తిరుమల రమేష్ చేతుల మీదుగా రామాజీపేట, అహ్మద్ నగర్ గ్రామాలకు చెందిన సుమారు 100 మంది వృద్ధులకు చేతికర్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ నిర్వహకురాలు సుశీలాదేవిని సర్పంచ్ తిరుమల రమేష్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు, గ్రామ పంచాయతీ పాలకవర్గం, నాయకులు, తదితరులు ప్రజలు పాల్గొన్నారు.

పౌష్టికాహారాన్ని తీసుకోవాలి

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

గర్భిణులు, బాలింతలు ఆరోగ్యవంతంగా ఉండేందుకు పౌష్టికాహారాన్ని తీసుకోవాలని అంగన్వాడి కేంద్రం సూపర్వైజర్లు నిర్మల, రుద్ర సూచించారు. శుక్రవారం మండలంలోని సర్వేలు అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన మహిళ సాధికారిక కార్యక్రమాల్లో వారు మాట్లాడారు. మహిళా శిశు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన పథకాలను గ్రామీణ పేద,మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా శిశువులకు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఈసం దేవిక,సత్తమ్మ, శైలజ పలువురు గర్భవతులు,తల్లులు పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రుల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని ధర్నా

నవతెలంగాణ-భువనగిరిరూరల్

జిల్లాలోని అన్ని ప్రభుత్వఆస్పత్రుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పీవైఎల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా వైద్యాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి బేజాడికుమార్ మాట్లాడుతూ అన్ని మండల కేంద్రాల్లో 50 పడకల ఆస్పత్రులు నిర్మిస్తామని, నియోజకవర్గ కేంద్రాలలో 100 పడగల ఆస్పత్రులను నిర్మిస్తామని హామీ ఇచ్చిన సీఎం కేసీఆర్ 9 ఏండ్లవుతున్నా ఆ హామీలను అమలు చేయడం లేదని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సాధుల శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులుగుండు నరేందర్, బాబు, సహాయ కార్యదర్శి చిరబోయిన బాలకృష్ణ, కోశాధికారి శికిలం వెంకటేష్, జిల్లా నాయకులు పుర్మ భాస్కర్, పగడాల దడిగే కృష్ణ, ఆర్ ఉదయ్, పురాణం ఉపేందర్, పి సతీష్, ఎం నరసింహులు ,ఏ వేణుగోపాల్‌రెడ్డి,బి.రాజు,వెంకటేశ్, శ్రీను పాల్గొన్నారు.



యాదవ యువజన విభాగం మండల అధ్యక్షులుగా లింగస్వామి

నవతెలంగాణ-భువనగిరిరూరల్

యాదవ యువజన విభాగం మండల అధ్యక్షులుగా మండలంలోని తుక్కాపూర్ గ్రామానికి చెందిన రాసాల లింగస్వామియాదవ్, మండల ప్రధాన కార్యదర్శిగా అనాజిపురం గ్రామానికి చెందిన శ్రీరాం శరత్ యాదవ్‌ను నియమిస్తూ భువనగిరి మండల యాదవ సంఘం అధ్యక్షులు చుక్కల శంకర్ యాదవ్ శుక్రవారం నియామకపత్రాలను అందజేశారు. కాగా జిల్లాకేంద్రంలోని ఎస్‌వీ.హోటల్‌లో మండల స్థాయి యాదవ సమావేశంలో యాదవ యువజన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు పుట్ట వీరేశ్ యాదవ్, జిల్లా కోఆర్డినేటర్ అవిశెట్టి రమేష్‌యాదవ్, డోలు దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు బెల్లి చంద్రశేఖర్‌యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి భాస్కర్,అశోక్, మాకోల్‌బాలు,గుండెబోయిన మహేష్, గజ్జివంశీ,రాసాలశేఖర్‌యాదవ్, కడారినవీన్, నరాలకృష్ణ పాల్గొన్నారు.



జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కృషి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం,ఐక్య సాధన కోసం కృషి చేస్తున్నట్టు ప్రెస్‌క్లబ్ భవన నిర్మాణ కమిటీ అధ్యక్షులు ఎండి ఖుర్షీద్ పాషాఅన్నారు. పట్టణంలో శుక్రవారం గెస్ట్‌హౌస్‌లో ప్రెస్‌క్లబ్,భవన నిర్మాణ కమిటీ సభ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపై సమాజంలో గౌరవ ప్రదమైన వృత్తి జర్నలిజం అని, సమాజంలో జరుగుతున్న వాస్తవ పరిస్థితులను ప్రజలకు ఉన్నది ఉన్నట్లుగా అందించడం వల్లనే జర్నలిస్టులకు గౌరవం పెరుగుతుందన్నారు. ఆలేరు లో ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి అందరూ సహకరించాలని కోరారు. జర్నలిస్టుల ఐక్యత చాటాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీనియర్ జర్నలిస్టులు తోట మల్లయ్య, పి.మాధవరెడ్డి,ఎలుగల కుమారస్వామి,వంగరి శివకుమార్, సామల సిద్దులు,ప్రెస్ క్లబ్ వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమకొండ ఉపేంద్రాచారి, ప్రధాన కార్యదర్శులు ఆరే భానుప్రసాద్,దాసి శంకర్, గుండు మహేందర్,ముల్లెక్కల రవి, కొరుటూరు ఉపేందర్, కూళ్ల సిద్దులు, సాయిరామ్,మంచన మల్లేశం,దూడల సాగర్,ఆరే సాయి,నరేష్ భైరీ విశ్వనాథం,మొహమ్మద్ షానూర్ బాబా,చింతకింది వెంకటేష్,చింతకింది కృష్ణ,పోతుగంటి సంపత్‌కుమార్,గుండు మధుసూదన్,మహ్మద్ జహంగీర్, సందెన శంకర్,పాకాల హరీష్, బీ.నరేష్,ఎం.సురేష్,తదితరులు పాల్గొన్నారు.

వయ్యారిభామ మొక్కపై రైతులకు అవగాహన

నవతెలంగాణ-ఆలేరురూరల్

హానికరమైన వయ్యారిభామ మొక్కను నివారించడం మన అందరి బాధ్యత అని రైతులకు అగ్రికల్చర్ ఫైనల్ ఇయర్ ఇంటర్ విద్యార్థులు అవగాహన కల్పించారు .శుక్రవారం మండలంలోని కొలనుపాక గ్రామంలో వయ్యారిభామ మొక్కపై అవగాహన కల్పించారు. వయ్యారిబామ ప్రభావంతో మానవులకు అస్తమ సంబంధ వ్యాధులు, జంతువులకు విషపూరి తమైంద న్నారు. పశువులపై చర్మపు గాయాలతో చర్మ సోదా కలిగిస్తుందన్నారు. జ్వరం, అలర్జీలు వస్తాయన్నారు. ఈనెల 16 నుండి 22 వరకు వయ్యారిభామ కలుపు నివారణ వారోత్సవాల సందర్భంగా రైతులకు అవగాహన కల్పిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శివ కుమార్ ,అగ్రికల్చర్ విద్యార్థులు దీపిక ,రాధమ్మ ,తేజశ్రీ ,ద్రుత శ్రీ తదితరులు పాల్గొన్నారు.

ఏటీఎం ప్రారంభం

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని యాదాద్రి కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ యొక్క ప్రథమ ఏటీఎం పట్టణంలోని నెహ్రూనగర్‌లో సొసైటీ చైర్మెన్ పోల శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. సొసైటీ ఎగ్జిక్యూటివ్ సొసైటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ గుణకొండ రాంబాబు మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సేవలందించే నిమిత్తం బీబీనగర్, భువనగిరి పట్టణ ప్రాంతాలలో ప్రస్తుతం మూడు ఏటీఎంలను ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్‌చైర్మెన్ గోల్కొండ సంజీవరావు, డైరెక్టర్లు పోచంశెట్టి రవీందర్, దూసర చంద్రశేఖర్, బచ్చు శ్రీనివాస్, బచ్చు నరేందర్, సిబ్బంది కర్నాకర్ పాల్గొన్నారు.

హెచ్ఎంఎస్ జిల్లా కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-భువనగిరి

హిందూ మజ్దూర్ సభ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రెబ్బ రామారావు భువనగిరి పట్టణంలోని రహదారి బంగ్లాలో జరిగిన కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా హెచ్ఎంఎస్ కమిటీని శుక్రవారం ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా దయ్యాల వెంకటేష్, ఉపాధ్యక్షులుగా ఎస్.ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా నలుగు కృష్ణ, కార్యదర్శులుగా ఎ.అరేందర్, కె.శ్రీనివాస్, బి.శ్రీనివాస్‌రెడ్డి, అధికారి ఎస్.సంపత్ ఎన్నికయ్యారు.



కల్లుగీత కార్మికులకు ఘనసన్మానం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని గౌడ భవన్‌లో సర్దార్ సర్వాయి పాపన్న యువసేన ఆధ్వర్యంలో పాపన్న జయంతి వేడుకలు పురస్కరించుకొని యువసేన సభ్యులు కల్లుగీత కార్మికులు పల్లె శ్రీనివాస్, మొరిగాడి (చింతల్ బస్తి) శ్రీశైలం, సీసా ప్రభాకర్‌లను శాలువా, మెమొంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా యువసేన అధ్యక్షులు సీస రాజేష్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలను కలుపుకొని బహుజన చక్రవర్తిగా బహుజన రాజ్యాన్ని ఏర్పాటు చేశారన్నారు. రాబోయే కాలంలో ఆయన ఆశయాల కోసం పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో యువసేన అధ్యక్షులుసీస రాజేష్, గౌరవ అధ్యక్షులు పులిపలుపుల మహేష్, ఉపాధ్యక్షులు దూడల రాజశేఖర్, ప్రధానకార్యదర్శి శశికాంత్, కోశాధికారి రాజేంద్రప్రసాద్, సాయిరాం, సాయినాథ్, రాజు, దూడల ప్రవీణ్, ఘనగాని రాము, ఘనగాని సంపత్ ,సుదగాని సాగర్ ,జనగాం సిద్దులు, మొరిగాడి సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

21న ధర్నాను జయప్రదం చేయండి

నవతెలంగాణ-బీబీనగర్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈనెల 21న జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ముందు నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శివర్గ సభ్యులు గాడి శ్రీనివాస్ కోరారు. సందర్భంగా మండలంలోని వెంకిర్యాల గ్రామంలో శుక్రవారం మహాధర్నా కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి చింతల సుబ్బారెడ్డి, నాయకులు ఎస్‌డి ఉమర్, సత్యనారాయణ, ఎర్రోళ్ల బసవయ్య, సోము జంగయ్య, మార్త భద్రయ్య, కౌడి నర్సింహ, పాండుచారి, బీరమ్ యాదయ్య, ఎర్రోళ్ల నర్సింహ, కురుమూర్తి యాదయ్య పాల్గొన్నారు.

రైలు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రైలు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆలేరు పట్టణం శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. రైల్వే హెడ్‌కానిస్టేబుల్ సుంకర సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. ఆలేరు వంగపల్లి రైల్వే స్టేషన్‌ల మధ్యలో కిలోమీటర్ నెంబర్ 261/29-31 ల వద్ద ఎగువ లైన్ రైలు పట్టాలపై ఒక గుర్తు తెలియని మగ వ్యక్తి వయస్సు దాదాపు 55 నుండి 60 సంవత్సరాలు గల వ్యక్తి వచ్చి ఏదో గుర్తు తెలియని రైలు తగిలి కింద పడి మృతి చెందాడు. అతని ఒంటిపై లైట్ గోధుమ కలర్ ఫుల్‌చొక్కా, ఆకుపచ్చ బనియన్, బ్రౌన్‌కలర్ పాయింట్ కలిగి ఉన్నాడు. మృతుని ఆచూకీ కోసం ఆలేరు ప్రభుత్వాస్పత్రిలోని మార్చురిగదిలో భద్రపరిచాం. వివరాలు తెలిసిన వారు భువనగిరి హెడ్‌కానిస్టేబుల్ ఎస్.సత్య నారాయణ ఫోన్ నెం: 8712658619, 8712568454లకు సమాచారం అందించాలి.



సర్దార్ సర్వాయి పాపన్న జయంతి

నవతెలంగాణ-నకిరేకల్

బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతిని పురస్కరించుకొని నకిరేకల్ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆ భవనం ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు కొండ జానయ్య గౌడ్, ఉపాధ్యక్షులు భూపతి వెంకటనారాయణ, ప్రధాన కార్యదర్శి చనగాని రవి, కోశాధికారి కొండ యాదగిరి, కౌన్సిలర్ కొండ శ్రీను, డైరెక్టర్ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర మాజీ కార్యవర్గ కార్యదర్శి దైద రవీందర్, సింగిల్ విండో మాజీ చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.


కొండమల్లేపల్లిలో...

దేవాలయంలో..

బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 373 వ జయంతి వేడుకలు శుక్రవారం మండలంలోని ఒగోడు గ్రామ కంట మహేశ్వర స్వామి దేవాలయం వద్ద ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రాచకొండ వెంకట్ గౌడ్, సర్పంచ్ అబ్బ గోని విజయలక్ష్మి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ దోరే పల్లి యాదగిరి, ఉప సర్పంచ్ రాచకొండ గోవిందు, మాజీ ఉపసర్పంచ్ మాద రామరాజు, సొసైటీ అధ్యక్షులు మాధ సత్తయ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

చింతపల్లి : బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడని గౌడ, గీత కార్మికుల సంఘం మండల అధ్యక్షులు, అనంతుల వెంకటయ్యగౌడ్, సర్పంచ్ రాటకొండ రుద్రమదేవి నరేంద్రప్రసాద్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలంలోని కురుమేడు గేటు పైన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గౌడ సంఘం జిల్లా నాయకులు కుంభం శ్రీశైలం గౌడ్, అనంతుల పెద్ద మల్లేష్ గౌడ్, అనంతుల పెద్ద జంగయ్య గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373


నల్లగొండ కలెక్టరేట్

సంవత్సరాల క్రితమే బహుజన రాజ్యాధికారం తీసుకోవచ్చు గోల్కొండ కోట పైన బహుజన జెండాను ఎగరవేసిన గొప్ప మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని కొనియాడారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతల మల్లేష్ గౌడ్, పెద్ద జంగయ్యగౌడ్, మాజీ సర్పంచ్ గౌని జంగయ్యగౌడ్, మాజీ జెడ్పిటిసి హరినాయక్ మాజీ ఎంపిటిసి పందుల యాదయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి ఉప్పు శ్రీశైలం, మైనార్టీ సెల్ అధ్యక్షులు చాంద్ పాషా, అనంతల పవన్, పెద్ద జంగయ్యగౌడ్, మల్లేష్‌గౌడ్ , గౌని రవిగౌడ్, ప్రశాంతపురి సర్పంచ్ కేతావత్ బంగారి జగన్ పరమేష్, రామకృష్ణగౌడ్ ఇంద్రకంటి మహేష్‌గౌడ్, గౌడ్ జెల్లా నరసింహగౌడ్, రాములుగౌడ్, పడకంటి మదర్‌గౌడ్, అల్వాల చింటూ, గజ్జ శ్రీకాంత్, శివ, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చండూర్ : సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనుంజయ గౌడ్ అన్నారు. శుక్రవారం చండూరు మండల పరిధిలోని నేర్మట గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373వ జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు బురకల శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘంగ్రామ శాఖ అధ్యక్షులు బురుకల అంజయ్యగౌడ్, రజక సంఘం మండల అధ్యక్షులు నాగిళ్ల శంకర్, ఉపాధ్యక్షులు బండమీది వెంకటయ్య, గౌడ సంఘ ఉపాధ్యక్షులు బురుకల శేఖర్‌గౌడ్, బురుకల సైదులు, కల్లు గీత కార్మిక సంఘం నాయకులు మాధగోని హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

గట్టుప్పల్లో..

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373 వ జయంతి సందర్భంగా ఘట్టుప్పల్ మండల కేంద్రంలోని చౌరస్తాలో గౌడ యువజన సంఘం అధ్యక్షుడు పెద్దగోని రాఘవేంద్రగౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ నాయకుడు భీమగాని మల్లేష్‌గౌడ్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెద్దగోని నరేందర్‌గౌడ్, బీఆర్ఎస్ మండల కమిటీ సభ్యుడు కర్నాటి అబ్బయ్యగౌడ్, గౌడ సంఘం ప్రధాన కార్యదర్శి బొల్లేపల్లి వెంకటేశంగౌడ్, మాదగాని గోపాల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చండూరు గౌడ సంఘం ఆధ్వర్యంలో...

చండూరు గౌడ సంఘం ఆధ్వర్యంలో బడుగు బలహీనవర్గాల, బహుజన నాయకుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్373 జయంతి సందర్భంగా ఆ గౌడ సంఘం అధ్యక్షుడు బీమనపల్లి శేఖర్‌గౌడ్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చండూరు, ప్రధాన కార్యదర్శి మోగుదాల శేఖర్‌గౌడ్, చండూరు మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దోటి వెంకటేష్ యాదవ్ గారు ఒకటో వార్డు కౌన్సిలర్ కోడి వెంకన్న , కోడి శీను తదితరులు పాల్గొన్నారు.

మర్రిగూడ : సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతి వేడుకలు శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ


చండూరు

సందర్భంగా పలువురు సర్దార్ పాపన్న విగ్రహానికి పూలమాలవేసి జోహార్లు అర్పించి పాపన్న బహుజనుల కోసం, బహుజనులు రాజ్యాధికారం సాధించడం కోసం చేసిన కృషిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల గౌడ సంఘం అధ్యక్షులు పందుల రాములు గౌడ్, ఉపాధ్యక్షులు కుక్కుడం ముత్యాల గౌడ్, మండల బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు చెరుకు శ్రీరామ్‌గౌడ్, సర్దార్ సర్వాయి పాపన్న మండల కమిటీ అధ్యక్షులు జమ్ముల వెంకటేష్‌గౌడ్, గునుగంటి యాదయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ : చిట్యాల మండల కేంద్రంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 377వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మండల గౌడ సంఘం అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ పాపన్న గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు రేగులగడ్డ నరసింహ గౌడ్, పొన్నం లక్ష్మయ్య గౌడ్, పంతంగి కరుణాకర్ గౌడ్, పబ్బతి సత్యనారాయణగౌడ్, కూనూరు మల్లేష్‌గౌడ్, మారగోని రమేష్ గౌడ్, దంతూరి సైదులు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

దేవరకొండ : బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటాలు చేయాలని తెలంగాణ గౌడ గీతా సంఘాల సమన్వయ కమిటీ జిల్లా చైర్మెన్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. శుక్రవారం దేవరకొండ మండలం తాటి కోల్ గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసిన శ్రీ శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న 373 వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గ్రామములో ఉన్న సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చొల్లేటి భాస్కరాచారి, కొర్ర లచ్చిరాం, పల్లు వీరయ్యగౌడ్, జూలూరు రేణుగౌడ్, జూలూరు ఆంజనేయులుగౌడ్, లచ్చిరాంనాయక్, వాల్దాస్త్రిరుపతయ్యగౌడ్, పాలకుర్లబాలయ్యగౌడ్, లక్ష్మయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : తెలంగాణ రాజ్యాధికార పోరాట యోధుడు హైదరాబాద్ గోల్కొండ కోటను ఏలిన తొలి బహుజన చక్రవర్తి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి వేడుకలను శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలో స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద సర్పంచ్ కుంభం శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. అనంతరం ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీ చనగోని శివ గౌడ్, బుడిగే శంకర్ గౌడ్, చిన్న మారయ్య గౌడ్, బాలాజ్ గౌడ్, ఎల్లయ్య గౌడ్, గణేష్ గౌడ్ ,శివ, వెంకటేష్ ,చంద్రయ్య, శ్రీనయ్య గిరి గౌడ్ తదితర గౌడ కులస్తులు పాల్గొన్నారు.

దేవరకొండ : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతి సందర్భంగా శుక్రవారం బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద సర్వాయి పాపన్న గౌడు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. నియోజకవర్గం అధ్యక్షులు రామావత్ రమేష్ నాయక్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బాలునాయక్ , మహమ్మద్ ఇమ్రాన్, గ్యార యాదగిరి, మాతంగి జాన్, హేమంత్, రవి నాయక్, దత్తునాయక్, అనిల్, జెస్సిక తదితరులు పాల్గొన్నారు.

నల్లగొండ కలెక్టరేట్ : తెలంగాణ గడ్డ మీద బహుజన రాజ్యాన్ని 360 సంవత్సరాల క్రితమే స్థాపించిన మహా యోధుడు, బహుజన రాజ్యాధికార ధీరుడు,మొట్టమొదటిసారి బహుజనులకు రాజ్యాధికారాన్ని రుచి చూపించిన మహనీయుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని బీఎస్పీ నల్లగొండ నియోజకవర్గ అధ్యక్షులు దున్న లింగస్వామి అన్నారు. శుక్రవారం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి కార్యక్రమాన్ని బహుజన్ సమాజ్ పార్టీ నల్లగొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నియోజకవర్గ అధ్యక్షులు దున్న లింగస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మల జిల్లా అధ్యక్షుడు లక్ష్మణాచారి, బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కోడి భీం ప్రసాద్, నల్లగొండ నియోజక వర్గ ఇన్చార్జి అంకెపాక శ్రీనివాస్, మైనార్టీ సెల్ కన్వీనర్ షేక్ చాంద్ పాషా, బి వి ఎఫ్ జిల్లా కో కన్వీనర్ పెరికె అభిలాష, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి నూరారపు రాంప్రసాద్, యునైటెడ్ ముస్లిం మైనారిటీ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా నాయకులు నజీరుద్దీన్,, మైనారిటీ సెల్ నియోజకవర్గం కో కన్వీనర్ షేక్ సద్దాం, నల్లగొండ పట్టణ అధ్యక్షులు బొజ్జ నరసింహ, ఉపాధ్యక్షులు ఇటికాల నవీన్, పట్టణ కమిటీ నాయకులు ప్రవీణ్, జావేద్, పాపాయి, రషీద్ పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

నవతెలంగాణ-దేవరకొండ

గత ఎన్నికలలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్డీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేతావత్ లాలునాయక్ మాట్లాడారు. సీఎం కేసీఆర్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి చెనమోని రాములు, జిల్లా ఉపాధ్యక్షులు అంకురి నరసింహ, అసెంబ్లీ కన్వీనర్ ఏటి కృష్ణ, కళ్యాణ్ నాయక్, వినోద్ రాథోడ్, గుండాల అంజయ్య ,పబ్బు సైదులు, శివర్ల రమేష్, అంజినాయక్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షుడిగా నరేందర్

నవతెలంగాణ-మర్రిగూడ



మర్రిగూడ మండలం లెంకలపల్లి గ్రామంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా రేణుకుంట్ల నరేందర్ శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షులు తోటకూరి శంకర్ ఆధ్వర్యంలో గ్రామ శాఖను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నరేందర్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి అందరినీ కలుపుకొని పనిచేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డికి, మండల నాయకులకు, లెంకలపల్లి బీఆర్ఎస్ కార్యకర్తలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి అయితగోని వెంకటయ్య,లెంకలపల్లి బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మానసిక ప్రశాంతతను కలిగి ఉండాలి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

ప్రతి ఒక్కరూ మానసిక ప్రశాంతతను కలిగి ఉండాలని బ్రహ్మకుమారి శకుంతల బెహన్జీ అన్నారు. శుక్రవారం మండలంలోని ఈదులగూడలోని బ్రహ్మకుమారి దివ్యదర్శన్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంటికి స్త్రీ ఎంతో ముఖ్యమని ఆమె అన్నారు. ధనం కంటే దీవెనలు చాలా ముఖ్యమని అతిరథ మహారదులు కౌరవుల వైపు ఉన్నప్పటికీ వారి దీవెనలు పాండవుల వైపు ఉండడంతో వారు విజయం సాధించారని అన్నారు. ప్రతి ఒక్కరూ కోపం, ఈర్ష్య, ద్వేషాలు, లాభం, అహంకారం వంటి వాటిని తొలగించి మానసిక ప్రశాంతతను గడపాలని ఆమె అన్నారు, కార్యక్రమంలో భవాని, భాగ్యలక్ష్మి, గీత, దివ్యశ్రీ, ఝాన్సీ, పుష్ప తదితరులు పాల్గొన్నారు.

'ఏఎన్ఎంల గోడు ప్రభుత్వానికి పట్టదా'

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

గత మూడు రోజులుగా 2వ ఏఎన్ఎంలు సమ్మె చేస్తున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని, ఏఎన్ఎంల గోడు ప్రభుత్వానికి పట్టదా అని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి ప్రశ్నించారు. నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద జరుగుతున్న రెండోవ ఏఎన్ఎం నిరవధిక సమ్మె మూడవ రోజు కార్యక్రమంలో పల్లా దేవేందర్‌రెడ్డి మాట్లాడారు. ఏఎన్ఎంల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ డివిజన్ కార్యదర్శి వీ. లెనిన్, జిల్లా అధ్యక్షురాలు రత్నకుమారి, జిల్లా కార్యదర్శి నర్సమ్మ, పద్మ, నాగమణి, సుశీల, గీతారాని, భూదేవి, లత, తదితరులు పాల్గొన్నారు.

యాదవ సంఘం మునుగోడు మండల అధ్యక్షుడిగా పూర్ణ చందు

నవతెలంగాణ-మునుగోడు



యాదవ సంఘం యూత్ అధ్యక్షుడిగా మండలంలోని దుబ్బ కాల్వ గ్రామానికి చెందిన బెల్లి పూర్ణచందును నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు మేకల వెంకన్న యాదవ్ ఉత్తర్వులు జారీ చేయడంతో శుక్రవారం ఆ సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు బట్టు జగన్ యాదవ్ మండల కేంద్రంలోని సత్య ఫంక్షన్ హాల్‌లో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా పూర్ణ చందు మాట్లాడుతూ యాదవ యువకుల హక్కుల సాధన కోసం మండలంలోని ప్రతి గ్రామంలో కమిటీల నియామకం చేపట్టి సంఘం బలోపేతం కోసం కృషి చేస్తానన్నారు. తమ నియామకానికి సహకరించిన మండల జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ , సర్పంచులు జాల వెంకన్న యాదవ్ , జక్కల శ్రీను యాదవ్ , నడింపల్లి యాదగిరి , యాదవ సంఘం మండల అధ్యక్షుడు సాగర్ల లింగస్వామి , డోలు దెబ్బ వ్యవస్థాపకులు మాల్గ యాదయ్య , ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

బహుజనుల హక్కుల కోసం పోరాడిన వీరుడు పాపన్నగౌడ్

నవతెలంగాణ-తుంగతుర్తి

సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని గౌడ సంఘం మండల అధ్యక్షులు తునికి సాయిల్‌గౌడ్ అన్నారు. సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద గ్రంథాలయచైర్మెన్ గోపగాని రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గౌడసంఘం నాయకులు గుండగాని రాములుగౌడ్, పులుసు యాదగిరి, గోపగాని శ్రీనివాస్, సంతోష్,బత్తుల జలంధర్, వెంకన్న పాల్గొన్నారు.

నూతనకల్ : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ పోరాట చరిత్రలు నేటి గౌడ యువత స్ఫూర్తిగా తీసుకొని అగ్రకులాల ఆదిపత్యానికి వ్యతిరేకంగా గౌడ కులస్తులు ఐక్యంగా పోరాడాలని గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు బిక్కి బుచ్చయ్యగౌడ్ పిలుపునిచ్చారు.మండలకేంద్రంలో పాపన్న జయంతి వేడుకల



చౌటుప్పల్‌లో...

సందర్భంగా చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గౌడ జన హక్కుల పోరాట సమితి రాష్ట్ర నాయకులు చిత్తలూరు నారాయణగౌడ్, అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లుగౌడ్, కార్యదర్శి రేసు రామన్నగౌడ్, సంయుక్త కార్యదర్శి తాడూరు సైదులుగౌడ్, గీత పనివారల సంఘం జిల్లా నాయకులు తొట్ల ప్రభాకర్‌గౌడ్, మండలనాయకులు ముత్తయ్యగౌడ్, గుణగంటి మల్లయ్యగౌడు,పులుసు వెంకన్నగౌడ్, వెంకన్నగౌడ్ ,లింగయ్యగౌడ్, పులుసుసతీష్‌గౌడ్ పాల్గొన్నారు.

తిరుమలగిరి:తిరుమలగిరి మున్సిపాలిటీ చౌరస్తాలో గౌడసంఘం ఆధ్వర్యంలో బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. త్వరలో సర్దార్ సర్వాయి పాపన్న సేన ఆధ్వర్యంలో పాపన్న విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.

అదేవిధంగా మండలంలోని వెలిశాల గ్రామంలో పాపన్నగౌడ్ 373 వ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల కార్పోరేషన్ మాజీ చైర్మెన్ మందులసామేల్, మాజీ సర్పంచ్ వేణురావు, మాజీ వార్డుసభ్యులు కొమ్ము సోమన్న, ఉద్యమకారుడు కూరెళ్ల ఉప్పలయ్య,కప్పల శంభయ్య, కప్పల ఐలయ్య పాల్గొన్నారు.

చివ్వేంల : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి జిల్లా ఉపాధ్యక్షులు శిగ జానయ్య గౌడ్ కోరారు.మండలకేంద్రంలోని కాటమయ్య గుడి ప్రాంగణంలో పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో శిగ సైదులు గౌడ్,శిగ పిచ్చయ్యగౌడ్, శిగ వీరయ్యగౌడ్,శిగనర్సయ్యగౌడ్, శిగ యాదగిరిగౌడ్, శిగ వెంకన్నగౌడ్,గునగంటి సుధాకర్‌గౌడ్, భూపతిసైదులుగౌడ్, శిగగోవర్ధన్ గౌడ్,శిగ నాగరాజుగౌడ్,వత్సవాయి నరేష్‌గౌడ్, శిగ సురేష్‌గౌడ్,సున్నం సతీష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సంస్థాన్‌నారాయణపురం:మండలంలో శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో,గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు.మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుత్తా ఉమా,జెడ్పీటీసీ వీరమళ్ళ భానుమతి, వెంకటేష్‌గౌడ్ పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆవుల రాములు,సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి,కార్యాలయ సిబ్బంది,సర్పంచ్ సుర్వి యాదయ్యగౌడ్ పాల్గొన్నారు.

భువనగిరి:జిల్లా గ్రంథాలయంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు డాక్టర్ జడల అమరేందర్‌గౌడ్ పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితిజిల్లాఅధ్యక్షులు కొలుపుల అమరేందర్, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి ఎం.సుధీర్, గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

ఆలేరురూరల్ :మండలంలోని శారాజుపేట గ్రామంలో సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలను గౌడ కులస్తులు నిర్వహించారు ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ బండ పద్మ పర్వతాలు,ఉపసర్పంచ్ కంతి మహేందర్,రచ్చ రామనర్సయ్య, పంచాయతీకార్యదర్శి స్వప్న, గౌడ సంఘం నాయకులు మొరిగాడి అశోక్, దూడల శ్రీధర్, మొరిగాడి శ్రీనివాస్, బంజారాపు రవి,వెంకన్న పాల్గొన్నారు.

అదేవిధంగా మండలంలోని గొలనుకొండ గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని గౌడ జన హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు ఆకుల శ్రీనివాస్ ,పాపన్న కమిటీ అధ్యక్షుడు భీమ గాని శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు బంధారపు మధు, లగ్గాని కుమార్,గౌడ సొసైటీ అధ్యక్షులు మాటూరి కృష్ణమూర్తి ,సభ్యులు సత్తయ్య ,బాలరాజు, నందయ్య ,రవి ,సత్తయ్య ,శివకుమార్, శ్రీనివాస్, వెంకటేష్, సుప్రదీప్ పాల్గొన్నారు.

భువనగిరి: పట్టణంలోని భువనగిరి ఖిల్లా వద్ద సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతిని పురస్కరించుకుని పాపన్న విగ్రహానికి బీజేపీ రాష్ట్ర నాయకులు సుధగాని హరిశంకర్‌గౌడ్ పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో సినీహీరో పంజాల జైహింద్‌గౌడ్, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు పంజాల రామాంజనేయులు, క్యూన్యూస్ చైర్మన్ తీన్మార్ మల్లన్న, మున్సిపల్ మాజీ చైర్మెన్ బర్రె జాహంగీర్, నాయకులు పోట్ల్లోల్ల శ్యామ్, సూర్వి వేణు,కాసుల ఆంజనేయులు, ముద్దగోని రామ్మోహన్, గనగాని మల్లేశ్, బత్తిని రాజు, బుయ్య కిరణ్ పాల్గొన్నారు.

చౌటుప్పల్‌రూరల్:చౌటుప్పల్ మండల పరిషత్ కార్యాలయంలో పాపన్నగౌడ్ 373వ జయంతి సందర్భంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సందీప్‌కుమార్,చౌటుప్పల్ డీఎల్‌పీఓ సాధన,ఎంపీఓ నర్సింహారెడ్డి, ఏపీఓ ఈశ్వరయ్య, భిక్షపతి పాల్గొన్నారు.

చౌటుప్పల్: చౌటుప్పల్ పట్టణకేంద్రంలో బడుగు, బలహీనవర్గాల నాయకులు సర్దార్ సర్వాయ్ పాపన్నగౌడ్ 373వ జయంతి ఉత్సవాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. గౌడ సంఘం ఆధ్వర్యంలో పాపన్నగౌడ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్ మాట్లాడారు. బడుగు, బలహీనవర్గాలను ఏకం చేసి గోల్కొండ కోటతోపాటు తెలంగాణ ప్రాంతంలో సుమారు 32 కోటలను జయించారని తెలిపారు. పాపన్నగౌడ్ ఆశయ సాధన కోసం యువతరం ముందుకు వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌడసంఘం నాయకులు బొంగు జంగయ్యగౌడ్, తొర్పునూరి మల్లేశ్‌గౌడ్, సందగల్ల సతీశ్, ఉష్కాగుల వెంకటేశ్, మునుకుంట్ల సత్యనారాయణ, చింతకింది అంజయ్య, బత్తుల లక్ష్మయ్య, తొర్పునూరి నర్సింహాగౌడ్, పాలకుర్ల స్వామి, ఉష్కాగుల నాగరాజు, తొర్పునూరి లింగస్వామి, చెరుకు లింగస్వామి, పబ్బు శ్రీకాంత్ పాల్గొన్నారు.

మోత్కూరు:మోత్కూర్ గీత కార్మిక సొసైటీ, బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో వేర్వేరుగా శుక్రవారం మోత్కూరు మున్సిపల్‌కేంద్రంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మెన్ మందుల సామేల్, బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్,గీత కార్మిక సొసైటీ అధ్యక్షుడు బీసు సత్తయ్య, నాయకులు దబ్బెటి రమేష్, మెరుగు యాదగిరి, కారుపోతుల శ్రీనివాస్, మొరిగాల వెంకన్న, గనగాని కృష్ణ, ఆంజనేయులు, ఎం. కృష్ణ, చంద్రయ్య, రాజయ్య, బీఆర్ఎస్ఎస్ నియోజకవర్గ అధ్యక్షుడు అనంతుల దేవాంజీ, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు గనగాని నర్సింహ, నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, బుర్ర యాదయ్య, బయ్యని రాజు, మెరుగుయాదగిరి, కలిమెల నర్సింహ, నాగేశ్వర్, సునీల్, బీసు యాదగిరి, కూ ఉప్పలయ్య, యాదగిరి, దేవాతదితరులు పాల్గొన్నారు.

రామన్నపేట: మూడున్నర శతాబ్దాల క్రితమే సమాజంలోని దోపిడీ దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడిన బహుజన మహావీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బావండ్లపల్లి బాలరాజు, కల్లుగీత కార్మిక సంఘం మండల కార్యదర్శి పులి బిక్షం గౌడ్ అన్నారు. సంఘం మండల అధ్యక్షులు ఎర్ర రవీందర్ అధ్యక్షతన సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతి ఉత్సవాలను మండలకేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కల్లు గీత కార్మిక సంఘం మండల కోశాధికారి మునుకుంట్ల లెనిన్, వైస్ఎంపీపీ నాగటి ఉపేందర్, మత్స్య కార్మిక సంఘం చైర్మన్ కందుల హనుమంతు, కోపకుని మీనయ్య, బాలగోని నరసింహ, పల్లె సత్యం, కల్లూరు



భువనగిరిలో...

జంగయ్య, పబ్బు స్వామి, అంతటి సత్తయ్య, గోపగోని ధర్మరాజు, కునూరు నర్సింహాస్వామి, వీరమల్ల నర్సింహ, కోనూరు సత్యనారాయణ ఎర్ర నవీన్ ఎర్ర మహాలింగం, మామిండ్ల రవి, కొండ మల్లయ్య, బోయపల్లి శ్రీశైలం, కొండూరు వెంకటేశం పాల్గొన్నారు.

కక్కిరేణి గ్రామంలో... సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ గారి 373 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త వేముల సైదులు, కల్లుగీత కార్మిక సంఘం నాయకులు నోముల సత్యనారాయణ, కొన్నే అశోక్, ఈదులకంటి శివ కుమార్, పాలగొని రాజు, చిర్రబోయిన సత్యనారాయణ, గుండేపూరి యాదయ్య, ముసాజు నవీన్, వేముల లింగస్వామి, వెంకన్న శ్రీకాంత్, మారయ్య తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా బీఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మేడి సంతోష్, మండల మహిళా అధ్యక్షురాలు కక్కిరేణి శిరీష, ఉపాధ్యక్షులు గూనిరాజు, ప్రధాన కార్యదర్శి నకరికంటి నరసింహ, బాలగోని మల్లయ్య గౌడ్, మల్లయ్య యాదవ్, మేకల అజయ్ కుమార్, బివిఎఫ్ మండల కన్వీనర్ లల్లుకేశ్వర్, బొడ్డు తేజ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండరూరల్ : హైదరాబాదు నుండి నుండి ఖమ్మం వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డిని చౌటుప్పల్‌లో కలవడానికి వలిగొండ గుండా వెళ్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గూడూరు నారాయణ రెడ్డిని మార్గం మధ్య నాగారం గ్రామంలో ఆపి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373 వ జయంతి వేడుకలకు బీజేపీ నాయకులు పోలు నాగయ్యగౌడ్ ఆహ్వానించగా గూడూరు నారాయణరెడ్డి సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్ర పటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మందుల మల్లేష్, పుండరికం, సత్తయ్య, మల్లేష్, భిక్షం, పవన్ తదితరులు పాల్గొన్నారు.

వలిగొండరూరల్: మండలపరిధిలోని గ్రామం మునగాల తుర్కపల్లి గ్రామంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373 వ జయంతి నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం మండల కోశాధికారి పలుసం స్వామిగౌడ్, కల్లుగీత కార్మిక సంఘం గ్రామ అధ్యక్షుడు బొమ్మగాని రామచంద్రగౌడ్,పలుసం భిక్షపతిగౌడ్,పలుసం పాండరి చంద్రమౌళి, శ్రీనివాస్, భాస్కర్, దశరథ,గణేష్, బాలరాజు, వెంకటేష్, మల్లయ్య ,మల్లేశం, లింగస్వామి, పాల్గొన్నారు.

రాజపేట: మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.గౌడ సంఘం మండల నాయకులు, ఎంపీపీ బాలమణి, అశోక్‌గౌడ్,తిరుమలేష్, సిద్ధులు, బీసీ సంఘం నాయకులు జూకంటి ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

మునగాల:మండల కేంద్రంలో శుక్రవారం గౌడ కులస్తుల ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ 373వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక శ్రీ శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయంలో గౌడ సంఘం నాయకులు కేక్ ను కట్ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘ నాయకులు నారగాని వెంకయ్యగౌడ్, నారగాని వెంకన్నగౌడ్, మామిడి శీనుగౌడ్ , గండు అంజయ్య ,కీర్తి రామస్వామి, మండవ శ్రీను,నారగాని వెంకటేశ్వర్లు ,మండవ శ్రీనివాస్, అశోక్, నారగాని గోపి,అమర గానిశీను, కట్టెకోల బజార్ బాబు, ప్రదీప్,సందీప్ పాల్గొన్నారు.

కోదాడరూరల్ : పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ చౌరస్తా లో కారింగుల అంజన్న గౌడ్ అధ్యక్షతన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 373 వ జయంతి శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో బహుజన తొలి చక్రవర్తి, బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్



హుజూర్‌నగర్‌లో...

జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఉపేందర్ గౌడ్, కొండా సైదయ్య, ఉయ్యాల నరసయ్య, మరికంటి లక్ష్మణ్, వేదశ్రీ వెంకటేశ్వర్లు, గ్యాస్ శ్రీను, పోలంపల్లి శ్రీను, పోలంపల్లి ఎల్లయ్య, మేకపోతుల సత్యనారాయణ, అలవాల వెంకటి, సాలయ్య, పాపయ్య, బండి శ్రీనివాస్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు.

మఠంపల్లి : సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ జయంతిని శుక్రవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన రహదారిపై మండల గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు వల్లబుదాస్ మహేష్‌గౌడ్, తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం అధ్యక్ష, ప్రధాన, కార్యదర్శులు దుండిగల ఎల్లయ్యగౌడ్, వల్లపు దాసు రవిగౌడ్, బుడిగ హుస్సేన్‌గౌడ్, కాసాని ఎల్లయ్య గౌడ్, అయితగాని సంభయ్యగౌడ్, వల్లబ్దాసు వీరయ్యగౌడ్, వల్లపు దాసు జోష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నాగారం : సర్దార్ సర్వాయి పాపన్న ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కషి చేయాలని గౌడ సంఘం మండల అధ్యక్షుడు పొదిల రమేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బహుజన విప్లవ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న 373వ జయంతీ సందర్భంగా గౌడ సంఘం ఆద్వర్యంలో పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, కేక్‌కట్ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొల్కాపురి శ్రీకాంత్‌గౌడ్, గౌడ సంఘం నాయకులు నాతి వీరమల్లుగౌడ్, కేశగాని అంజయ్యగౌడ్, మొగలగాని అనిల్, చిత్తలూరి వెంకన్న, బొమ్మగాని జానీ, వేముల రాంమూర్తి, అనంతుల ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

హుజూర్ నగర్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చెరి 10 కోట్ల రూపాయలు చొప్పున 20 కోట్ల రూపాయలు మంజూరు చేసి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ కోటను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని భారత కల్లుగీత కార్మిక సొసైటీల ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు ఎరగాని నాగన్నగౌడ్ అన్నారు. సర్దార్ పాపన్న గౌడ్ 373 వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు.

పెన్‌పహాడ్ : బహుజన యుద్ధ వీరుడు సర్వాయి పాపన్న 373 జయంతి వేడుకలను మండల పరిధిలోని లింగాల, తంగెళ్ళగూడెం గ్రామాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మామిడి వెంకన్న, మామిడి సర్వయ్య, మామిడి శోభన్, సురభి వెంకటేశ్వర్లు, వెంకన్న, సైదులు, వెంకటనారాయణ, వీరయ్య, మధు, సోమయ్య, వెంకటేశ్వర్లు, సంతోష్, నాగరాజు, సైదాబాబు, మణికంఠ, కాసిం, చిన్నకాశయ్య, నాగేష్, బాబురావు, ఆదర్శ్, మహేష్, యశ్వంత్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

చిలుకూరు : సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఆశయాలను కొనసాగిస్తామని జై గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు సురగాని లింగయ్య గౌడ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించిన సందర్భంగా ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కొండ వీరబాబు, కొండ రామాంజనేయులు, కొండ వెంకటేశ్వర్లు, గీత పని వాళ్ళ సంఘం అధ్యక్షులు మరీదు సైదులు, గుండు ఉపేందర్, మండవ వెంకటేశ్వర్లు, అమరుగాని లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

ధ్వజారోహణ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

శ్రావణమాస చతుర్వేద పారాయణ మహా కృతువు సందర్భంగా ఆర్య సమాజంలో గురువారం ధ్వజారోహణ, నూతన యజ్ఞశాల, చతుర్వేద పారాయణ మహా కృత కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి ప్రారంభించి మొక్కులు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్య సమాజం ద్వారా అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టడం, ఆర్య సమాజంలో నిత్యం యజ్ఞం, యోగ, కూచిపూడి నృత్యాలు, కరాటే శిక్షణ ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఆర్య సమాజ్ అధ్యక్షుడు మాజీ మున్సిపల్ చైర్మన్ బోయినపల్లి కృష్ణారెడ్డి మాట్లాడుతూ శ్రావణమాసంలో ఆర్య సమాజంలోని ప్రతి ఒక్కరికి ఉచితంగా యజ్ఞం చేసుకునే అవకాశం కల్పించామని ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బ గోని రమేష్ గౌడ్, కాంచన పల్లి రవీంద్రరావు, కంది సూర్య నారాయణ, గోపాల్ రెడ్డి ,శంకర్, నరసింహ చారి, శంకరయ్య, సాయిబాబా, లక్ష్మీ నర్స్, సత్తయ్య, కోటయ్య, శశిరేఖ, వెంకటేశ్వర్లు, పండిట్ వేద మిత్ర తదితరులు పాల్గొన్నారు.

భూ నిర్వాసితులకు పునరావాసం కల్పించాలి

నవతెలంగాణ-అడవిదేవులపల్లి

అడవిదేవులపల్లి మండలంలో కృష్ణపట్టి ప్రాంతాల్లో టెయిల్ పాండ్ డ్యాం నిర్మించడంతో బ్యాక్ వాటర్ స్టోరేజ్ వల్ల చిట్యాల, నడిగడ్డ, జలకోటితండ గ్రామల భూ నిర్వాసితులకు పునరావాసం కల్పించాలని సీపీఐ(ఎం) అడవిదేవులపల్లి మండల కో కన్వీనర్ కుర్ర శివనాయక్ అన్నారు. సీపీఐ(ఎం) అడవిదేవులపల్లి మండల కో కన్వీనర్ కుర్ర శివనాయక్ చిట్యాల గ్రామాన్ని సందర్శిస్తూ వాళ్ల సమస్యలను తెలుసుకుని అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. చుట్టూ ఇళ్లల్లోకి నీళ్లు రావడం తద్వారా వాళ్లకి పునరావాసం కోసం గత 15 సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న స్థానికులు ఉన్నత అధికారులకు, ప్రజాప్రతినిధులకి వేలసార్లు మొరపెట్టుకున్న వాళ్ల సమస్య పరిష్కారం కాకపోవడం లేదన్నారు. తక్షణమే సర్వే చేసిన వాటిని పునరావాస చర్యలు చేపట్టి చిట్యాల నడిగడ్డ జాలకోటి తండా గ్రామాల స్థానికులకు పూర్తిస్థాయిలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ కల్పించి, నష్టపరిహారం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలని తక్షణమే వాళ్లకి పునరావాసం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాంబాబు, రామాంజనేయులు, హరినారాయణ, వెంకయ్య మట్టయ్య, బాబా , నాగేశ్వరరావు, దుర్గయ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

స్వేరో పదాన్ని ఆక్స్ఫర్డ్ డిక్షనరీలో చేర్చడం సంతోషకరం

నవతెలంగాణ-నాంపల్లి

స్వేరో పదాన్ని ఆక్స్ఫర్డ్ డిక్షనరీలో చేర్చడం చాలా సంతోషకరమైన విషయం అని స్వేరో స్టూడెంట్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఆకులపల్లి నరేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. 2012లో ప్రారంభమైన స్వేరోస్ నెట్వర్క్ నేడు విశ్వవ్యాప్తమైనదని దీనికోసం అహర్నిశలు కష్టపడిన ప్రతి ఒక్క స్వేరోకి ధన్యవాదాలు తెలియజేశారు. డా. ఆర్. యస్. ప్రవీణ్ కుమార్ ఒక్కడితో మొదలై కోట్లాదిమందిని చేరిన స్వేరోఇజం నేడు భారత ఉపఖండం నుండి ఖండాంతరాలు వ్యాప్తి చెందిందని తెలిపారు.

విద్యుత్ వైర్లను తొలగించాలని ఎంపీపీకి వినతి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి పట్టణంలోని వినాయక నగర్ కాలనీలో 33 కెవి, లెవెన్ కెవి విద్యుత్ స్తంభాలను తొలగించాలని కాలనీకి చెందిన పలువురు ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి ఆయన కార్యాలయం నందు ఎంపీపీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ తమ కాలనీలో హై టెన్షన్ లైన్ ఉండడంతో ఇండ్ల నివాసం మధ్య తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వైర్లను వేరే చోటికి మళ్లించాలని అన్నారు ఈ సందర్భంగా సానుకూలంగా స్పందిస్తూ విద్యుత్తు సమస్యను పరిష్కరించే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కాలనీవాసులు ఎండి ఖదీర్ , తోటపల్లి శ్రీను, వెంకటయ్య, జంగయ్య రజనీకాంత్ ,రమేష్ ,అనిల్, శంకర్ , వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

మట్టి రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపీపీ

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి మండల పరిధిలోని కోర్రోని తండా గ్రామ పంచాయతీ పరిధిలో రైతుల వ్యవసాయ భూములకు వెళ్లేటువంటి దారి సక్రమంగా లేకపోవడంతో ఇట్టి విషయంపై గ్రామానికి చెందిన పలువురు రైతులు రోడ్డు సమస్యను పరిష్కరించాలని ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డిలను కోరగా వెంటనే వారు స్పందిస్తూ శుక్రవారం కుర్రోన్ తండా గ్రామంలో తమ సొంత నిధులతో రెండు కిలోమీటర్ల మట్టి రోడ్డు పనులకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాము నాయక్, ఉపసర్పంచ్ లతా పాండు నాయక్, గణేష్ , బిల్యా, పండు ,నరేందర్, మాన్సింగ్ నాయక్, తదితర రైతులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

ఆర్టీసీ విలీన ప్రక్రియను వేగవంతం చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడరూరల్

తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేస్తూ ఆగస్టు 6న శాసనసభలో ఆమోదం పొందిన ఆర్టీసీ విలీన బిల్లు ప్రక్రియను వేగవంతం చేయాలని పలువురు ఆర్టీసీ కార్మికులు కోరారు. గురువారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద వారు మాట్లాడుతూ విలీనం వల్ల కార్మికులకు జరిగిన నష్టాలను నివారించి ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా వేతనాలు పెంచాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రీజినల్ సహాయ కార్యదర్శి తాళ్లపల్లి వినయ్‌కుమార్, డిపో అధ్యక్ష కార్యదర్శులు కే.రాములు, పి.బాలయ్య, నాయకులు ఎం.చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

ఐఐటీలో లాంగ్ టర్మ్ కోచింగ్

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమ గురుకుల సంస్థల ఆధ్వర్యంలో ఐఐటీ లాంగ్ టర్మ్ కోచింగ్ ఇస్తున్నట్లు ఆర్‌సీఓ అరుణకుమారి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2022-23 లో పదవ తరగతిలో ఉత్తీర్ణులైన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు సాంఘిక సంక్షేమ ఆర్‌సీఓ కార్యాలయం నల్లగొండ నందు ఈనెల 19 లోపు దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

సంక్షేమ పథకాలను సకాలంలో అందించాలి



●ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రభుత్వ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు సకాలంలో అందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి రాష్ట్ర స్థాయి ఉన్నత అధికారులతో కలిసి తెలంగాణకు హరితహారం, గృహలక్ష్మి , జీఓ 59, బీసి, మైనారిటీ లకు లక్ష ఆర్థిక సహాయం, గొర్రెల పంపిణీ తదితర కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు. ప్రభుత్వ పథకాలను, అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు సకాలంలో అందించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు.జిల్లా కలెక్టర్ ఆర్.వి.కర్ణన్ మాట్లాడుతూ, స్వతంత్ర భారత వజ్రోత్సవాల వేడుకల ముగింపు సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 26 వ తేదీన కోటి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినందున జిల్లాకు కేటాయించిన లక్ష్యం పూర్తి చేస్తామని,ఇప్పటికే 5 లక్షలు మొక్కలు నాటుటకు గుంతలు తవ్వడం పూర్తి చేసినట్లు, వారం రోజుల్లో గుంతలు పూర్తి చేసి 8 లక్షలు మొక్కలు లక్ష్యం పూర్తి చేయనున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్, జిల్లా గ్రామీణాభి వృద్ధి అధికారి కాళిందిని, జిల్లా అటవీ అధికారి రాం బాబు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేస్తూ వైద్య సేవలు అందించాలి
ప్లేట్లెట్స్ యూనిట్లు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలి
ఆరోగ్య మహిళా సేవలను విస్తృత పరచాలి
కలెక్టర్ ఆర్వి. కర్ణన్

డెంగ్యూ, వైరల్ జ్వరాలు,సీజనల్ వ్యాధులు వస్తున్నందున అన్ని విభాగాల వైద్య సిబ్బంది, సమన్వయంతో ప్రజలకు వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆర్వి. కర్ణన్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, దాని అనుబంధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రైవేట్ హాస్పిటల్ లో డెంగ్యూ కేసులు రాపిడ్ డెంగ్యూ కిట్ ద్వారా పరీక్షించి పాజిటివ్ వస్తె ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి కి రిఫర్ చేసి పాజిటివ్ గా వస్తేనే డెంగ్యూ పాజిటివ్ గా ప్రకటించాలని ఆదేశించారు. ఈ సీజన్లో చాలామంది వైరల్ ఫీవర్ తో బాధపడుతున్నందున జ్వరాల కారణంగా రక్తంలో ప్లేట్లెట్స్ పడిపోవడం జరుగుతుందన్నారు. ప్లేట్లెట్స్ కోసం బ్లడ్ బ్యాంకులకు వస్తున్నా వారి సంఖ్య పెరుగుతుందని, ప్రైవేట్ బ్లడ్ బ్యాంకు ల నుండి ప్రైవేట్ హాస్పిటల్స్ కు ప్లేట్ లెట్స్ యూనిట్ లు వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని డిఎంహెచ్ఓ ను ఆదేశించారు. ఈ విషయంలో అజాగ్రత్తగా ఉండరాదని వైద్య సిబ్బందికి సూచించారు. జిల్లాలో ఎన్ని డెంగీ కేసులు ఉన్నాయని డీఎంహెచ్ఓ ను అడగగా 38 కేసులు ఉన్నాయని తెలిపారు. ఆ కేసులకు సంబంధించిన మండలాల వారిగా సమీక్షించారు. హెచ్ఐవి రోగులకు ఆరోగ్య సేవలు, ఎయిడ్స్ సొసైటీ గురించి చర్చించారు. ఐసిపి ఎన్ని సెంటర్లు ఏం విధులు నిర్వహిస్తున్నారుఅని అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్య మహిళా వైద్య సేవలు విస్తృతం చేయాలన్నారు. దేవరకొండలో భవిత, పిహెచ్సి సెంటర్ల వారు సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. అన్ని రకాల అంగవైకల్యం గల వారి పూర్తి వివరాల కోసం అంగన్వాడీ, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంల చేత సర్వే చేయించాలన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదరపు కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్, డి ఎం హెచ్ ఓ డాక్టర్. కొండలరావు, డాక్టర్లు లచ్చి నాయక్, మాతృ, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డా. రాజకుమారి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి కృష్ణవేణి, డిపిఓ విష్ణువర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


విద్యుత్ స్తంభం తొలగింపు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల పట్టణ కేంద్రంలోని కనకదుర్గ దేవాలయం ప్రాంగణంలో ప్రధాన ద్వారానికి అడ్డుగా ఉన్న కరెంటు స్తంభమును తొలగించాలని సీపీఐ(ఎం) నాయకులు నారబోయిన శ్రీనివాస్ మున్సిపల్ పార్లకవర్గం, ఎలక్ట్రిసిటీ సిబ్బంది, దేవస్థాన కమిటీ వారి దృష్టికి భక్తులు అసౌకర్యానికి గురవుతున్నారని తెలుపగా సానుకూలంగా స్పందించి శుక్రవారం ఎలక్ట్రిసిటీ సిబ్బంది కరెంటు స్తంభంను తొలగించారు. కరెంటు స్తంభము తొలగించడానికి సహకరించిన మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డికి, ఆలయ కమిటీ పాలకవర్గానికి, ఎలక్ట్రిసిటీ ఏఈకి నారబోయిన శ్రీనివాసులు, చిట్యాల ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు.

అందుల వృద్ధాశ్రమం నిర్మాణాకి సన్ షైన్ విద్యార్థుల విరాళం

నవతెలంగాణ-చండూర్



అందుల, అనాధల వృద్ధాశ్రమము నిర్మాణానికి సంకల్పించిన సోచ్ మేనేజ్మెంట్ సంస్థ వారికి చండూరు మున్సిపాలిటీ కేంద్రంలో సన్ షైన్ పాఠశాల విద్యార్థులు, యాజమాన్యం తోడ్పాటుతో సేకరించిన విరాళాలు మొత్తం రూ 1,16,000 (ఒక లక్ష 16 వేల రూపాయలు) చెక్కును సోచ్ సంస్థకు కరస్పాండెంట్ కోడి వెంకన్న శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోచ్ సంస్థలో ఇప్పటివరకు 1037 మంది అందులు ,అనాధలు వివిధ వృత్తి విద్య కోర్సులలో తర్ఫీదు పొంది వివిధ రంగాలలో స్థిరపడడం జరిగిందని ఇప్పుడు దేశంలోనే మొదటిసారిగా అందుల కొరకు వృద్ధాశ్రమాన్ని నిర్మించుటకు పూనుకున్నారని తెలుపుతూ యాజమాన్యానికి సహకరించిన విద్యార్థులందరికీ ,ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కోడి సుష్మ, ప్రిన్సిపాల్ రవికాంత్ పాల్గొన్నారు.

వచ్చే ఎన్నికల్లో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమే

నవతెలంగాణ-నకిరేకల్

వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని టీపీసీసీ రాష్ట్ర మాజీ కార్య నిర్వాహక కార్యదర్శి దైద రవీందర్ పేర్కొన్నారు. శు క్రవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. నకిరేకల్ నియోజకవర్గంలో పది రోజులుగా గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అమలు చేసే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించే కార్యక్రమం చేపట్టినట్లు చెప్పారు. ఈ సమావేశంలో మాజీ సింగిల్ విండో చైర్మన్ గార్లపాటి రవీందర్ రెడ్డి, నాయకులు దేవులపల్లి వెంకన్న, మహ్మద్ సర్వర్ మియా , చింతల శ్రీనివాస్ , పోతుల యాదగిరి, వంటెపాక నాగయ్య , యం.డి యూసుఫ్ , అబ్దుల్ మజీద్ , జాన సుధాకర్, వంటెపాక ప్రసాద్ , వంటెపాక నక్షత్ , చనగోని రాజశేఖర్ గౌడ్ , నర్సింగ్ మహేష్ గౌడ్ , చనగోనినాగరాజు , చెరుపల్లి సైదులు , పశుపతి , నల్గొండ మహేష్ పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

నవతెలంగాణ-నాంపల్లి

మండలంలోని జాన్ తండ గ్రామపంచాయతీకి చెందిన బిఆర్ఎస్ కార్యకర్త సభావత్ రాంకోటి అనారోగ్యంతో చనిపోయారు. బీఆర్ఎస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు సర్దార్ ద్వారా విషయం తెలుసుకున్న నాంపల్లి మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్‌రెడ్డి అనివార్య కారణాల ద్వారా అంత్యక్రియల్లో పాల్గొనలేక సర్దార్ ద్వారా 10 వేల రూపాయలు పంపించి రాంకోటి కుటుంబానికి ఇప్పించారు. ఈ కార్యక్రమంలో సర్దార్ తో పాటు శ్రీనివాస్, బాషా,జబ్బార కొట్య, శ్రీను, లచ్చిరాం, శంకర్, శ్రీను, రవి, నరేష్, మేగవత్ యాదగిరి, హరిసింగ్, వార్డు మెంబర్ లు, బీఆర్ఎస్ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

భూసాముల పాలిట సింహం స్వప్నం సర్దార్ సర్వాయి పాపన్న

నవతెలంగాణ-చింతపల్లి

భూస్వాముల పాలిట సింహ స్వప్నం సర్వాయి పాపన్న గౌడ్ అని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి, కళ్ళు గీత కార్మికుల జిల్లా ఉపాధ్యక్షుడు ఉడుగుంట్ల రాములు, గౌడ కళ్ళు గీత కార్మికుల సంఘం మండల అధ్యక్షులు అనంతుల వెంకటయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం చింతపల్లి మండలంలోని గోడు కొండ్ల, కురుమేడు చింతపల్లి కుర్మపల్లి తదితర గ్రామాలలో పాపన్నగౌడ్ 373 వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో గౌడ గీత కార్మికుల జిల్లా కన్వీనర్ అనంతుల పెద్ద జంగయ్య గౌడ్, అనంతుల పెద్ద మల్లేష్ గౌడ్, మాజీ సర్పంచ్ గౌని జంగయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ పందుల యాదయ్య గౌడ్ అనంతుల దుర్గయ్య గౌడ్, పడకండి మదర్ గౌడ్, జల్లా నరసింహ గౌడ్, పందుల శ్రీనివాస్ ,అల్వాల శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ తపస్ రాష్ట్ర వ్యాప్త ఉద్యమ జాగరణ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-పెద్దవూర

ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ రాష్ట్రవ్యాప్త ఉద్యమ జాగరణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 21వ తేదీన ఇందిరాపార్క్ హైదరాబాద్ వేదికగా జరిగనున్న మహాధర్నా పోస్టర్‌ను శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రశిక్షణ ప్రముఖ్ గుర్రం ప్రభాకర్‌రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కొనమంచి శ్రీనివాస్ ఉద్యమ జాగరణ పోస్టర్‌ను ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం కావాలంటే ఈ ధర్నాకు ఉపాధ్యాయులు అందరూ పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బాధ్యులు అలుగుబెల్లి కరుణాకర్‌రెడ్డి, రేపాల అశోక్, జీ.రామ్మోహన్, గుర్రం సత్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.